


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

బుధవారం, 25 ఫిబ్రవరి 2026

పేజీలు 14


## ప్రభుత్వ పాఠశాల బాలికలను టార్గెట్ చేసిన యువకుడు!!

### చిన్న మొబైల్ ఫోన్లతో ఎర వేసి వేధింపులు!!

### అనంతపురం వన్ టౌన్ పరిధిలో వికృత చేష్టలు, పోలీసుల అదుపులో యువకుడు?



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** అనంతపురం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాలికల భద్రతకు ముప్పుగా మారిన ఓ యువకుడి వికృత చేష్టలు వెలుగులోకి వచ్చాయి. నగరంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినులను లక్ష్యంగా చేసుకున్న సదరు యువకుడు, చిన్న చిన్న మొబైల్ ఫోన్లను కానుకలుగా ఇచ్చి వారితో చనువుగా మెలగడం, అనంతరం స్నేహం చేయాలని వేధింపులకు గురిచేయడం పరపాటుగా మార్చుకున్నట్లు సమాచారం. ప్రతిరోజూ పాఠశాల పరిసర ప్రాంతాల్లో తిరుగుతూ బాలికలను మాటలతో ఆకర్షించడం, మొబైల్ ఫోన్లు చూపిస్తూ పరిచయాలు పెంచుకునే ప్రయత్నం చేయడం ద్వారా వారి మనసులను దుర్వినియోగం చేస్తున్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. ముఖ్యంగా ఇప్పుడున్న స్మార్ట్ ఫోన్లు కాకుండా చిన్న సైజ్ మొబైల్ ఫోన్లను ప్రత్యేకంగా ఎరగా ఉపయోగిస్తూ బాలికలను ఆకర్షిస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఈ యువకుడిపై గతంలోనే పలు ఫిర్యాదులు అందడంతో వన్ టౌన్ పోలీసులు ఇప్పటికే రెండు సార్లు కౌన్సిలింగ్ ఇచ్చినప్పటికీ, అతడి ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాకపోవడంతో పరిస్థితి తీవ్రతరం అయింది. తాజాగా బాలికల తల్లిదండ్రులు, స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు పోలీసులు సదరు యువకుడిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. బాలికల భద్రతకు ఎలాంటి ముప్పు తలెత్తకుండా కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే చట్టపరమైన చర్యలు తప్పవని వన్ టౌన్ పోలీసులు స్పష్టం చేశారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ కొనసాగుతోందని, బాధితుల వివరాలను గోప్యంగా ఉంచుతున్నట్లు పోలీసులు తెలిపారు.




## నా ఆధార్.. నా ఇష్టం..!

ఒకే ఐడి.. రెండు ఆధార్ కేంద్రాలు...

నియమాలు.. నిబంధనలు డోంట్ కేర్...

అధిక వసూళ్లతో కొల్లగొడుతున్న నిర్వాహకుడు...

సంఘ విద్రోహుల శక్తుల చేతుల్లోకి వెళితే పరిస్థితి ఏమిటి..?

నిద్రావస్థలో యు ఐ డి ఏ ఐ

03లో

ఒకే ఐ డి పై రెండు కేంద్రాలు నిర్వహిస్తున్న ఆధార్ సెంటర్ల బాగోతం గురించి మరిన్ని ఆధారాలతో పాఠకుల ముందుకు తీసుకొస్తాం.

**అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్**

ఆధార్ ప్రత్యేకమైనది.. సురక్షితమైనదిగా భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ భారతదేశ పౌరులకు జారీ చేసే పత్రం. ఆధార్ కార్డ్ మనుగడ లోకి తీసుకొచ్చిన తర్వాత ప్రతి దానికి ఆధార్ కార్డు ప్రామాణికంగా మారింది. ఈ ఆధార్ కార్డ్ ఉంటే చాలు ఏ పనైనా జరిగిపోతుంది. ఆధార్ కార్డు లోని 10 నంబర్లను కొడితే ఆ వ్యక్తి బయోడేటా మొత్తం బయటకు వస్తుంది. అంతటి ప్రయోజనకారి అయిన ఆధార్ ను తప్పుగా వినియోగిస్తే అంతకు మించిన ప్రమాదకారిగా మారుతుంది అనడంలో సందేహమే లేదు. మరి అలాంటి.. ఆధార్‌ను కాసుల కోసం కొందరు ఇష్టానుసారంగా మార్పులు చేర్పులు చేస్తుండడం ఇప్పుడు ఆందోళన కలిగిస్తోంది.

### యు ఐ డి ఏ ఐ నిద్రావస్థ వీడాలి.. సంఘవిద్రోహుల చేతుల్లోకి వెళ్తే పరిస్థితి ఏమిటి..?

ఆధార్ సేవా కేంద్రాలు ప్రభుత్వ కార్యాలయ పరిధిలోని నిర్వహించాలని యు ఐ డి ఏ ఐ నిబంధన ఉంది. అయితే అనంతపురంలో పలు ప్రాంతాల్లో ప్రైవేట్ షాపులలో ఆధార్ సెంటర్లు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఆధార్ సవరణలను తీవ్ర కఠిన తరం చెయ్యగా.. భవిష్యత్తులో వారు ఇబ్బంది పడతారని తెలిసి కూడా అధిక మొత్తంలో డబ్బులు తీసుకొని తప్పుడు ఎంట్రీలు చేస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. ఇక టేక్ ఇట్ ఈజీ పాలసీ తో వీరికి అవగాహన లేక సంఘవిద్రోహులకు ఎవరికైనా ఇలాంటివి చేసి పెడితే పరిస్థితి ఏమిటన్న ఆందోళన ఇప్పుడు పీడిస్తోంది. జిల్లా ఉన్నతాధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, ఆధార్ కేంద్రాల నిర్వహణ పట్ల దృష్టి సారించకపోతే భవిష్యత్తు ఇబ్బందులు తప్పవేమో..?






## వైభవంగా గవిమఠం పీఠాధిపతుల అడ్డ పల్లకి మహోత్సవం



### పురవీధుల వెంబడి ఊరేగిన పీఠాధిపతులు

### ప్రత్యేక ఆకర్షణగా కళాకారుల నృత్యాలు, విశేష వేషధారణలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్**

పట్టణములోని ప్రసిద్ధ ఆధ్యాత్మిక శైవ క్షేత్రం శ్రీ గవిమఠ స్థిత చంద్రమౌళీశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో ముఖ్య ఘట్టమైన పీఠాధిపతుల అడ్డ పల్లకి గ్రామోత్సవం సోమవారం ఉదయం వైభవంగా నిర్వహించారు. మండల పరిధిలోని బూదగవి గ్రామంలో ఉన్న మూలమఠం నుంచి ఉరవకొండలోని వెలిగొండ రహదారిలో ఉన్న విడిది మంటపానికి పీఠాధిపతులను గవి మఠం సిబ్బంది



03


4వ వర్ధంతి



కీ॥శే॥ పుట్టపర్తి బయపరెడ్డి గారు
తనకంటివారిపల్లి గ్రామం, ధర్మవరం మం॥, శ్రీసత్యసాయి జిల్లా
మరణం: 25-02-2022

నాన్న నువ్వు మమ్మల్ని వదిలి 4 సం॥లు అవుతున్న మీ జ్ఞాపకాలు చిరకాలం మా మదిలో నిలిచివుంటాయి. మీ స్నేహితులు, బంధుమిత్రులు మీ గురించి గుర్తుచేసుకున్నప్పుడు ఏ ఆడంబరాలకు పోకుండా బంధుత్వాలకు, అభిమానాలకు విలువ ఇవ్వాలనే మీ ఆలోచన మేము బ్రతికున్నంత వరకు మీ అడుగుజాడలో నడుచుకుంటామని, మీ ఆశీస్సులు మాపై ఎప్పుడు ఉండాలని కోరుకుంటూ... మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ...

కుమారుడు : పి. ప్రతాప్‌రెడ్డి, MCA,
Director
★ HYDERABAD ENGLISH MEDIUM SCHOOL
★ GLOBAL GROUP OF INSTITUTIONS
Anantapuramu, Cell : 9966151451

అన్నా-తమ్ముళ్లు, అక్కా-చెల్లెళ్లు, బావ-బామరుదులు
కుమారులు-కోడళ్లు, కుమార్తెలు-అల్లుళ్లు, మనవళ్లు-మనవరాళ్లు

## స్వర్ణ గ్రామం ఉద్యోగి సస్పెన్షన్

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నరసాపురం స్వర్ణ గ్రామం సిబ్బంది వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ కార్తీక్ కుమార్ గత సంవత్సరం సెప్టెంబర్, డిసెంబర్ నెలలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు నగదు 96వేల రూపాయలు ప్రభుత్వానికి సకాలంలో చెల్లించకుండా నిర్లక్ష్యంగా చేయడంతో సస్పెన్షన్ చేసినట్లు డిప్యూటీ ఎంపీడీవో ఏకాంబరేశ్వర్ తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసి మిగిలిన నగదును ప్రభుత్వానికి కట్టడంలో ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ అసిస్టెంట్ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో శాఖపరమైన చర్యలు తీసుకున్నామని ఎంపీడీవో లక్ష్మీనారాయణ తెలిపారు.

## ఆంజనేయ స్వామిని దర్శించుకున్న తహసిల్దార్



**బొమ్మనహల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండలం గౌనూర్ గ్రామంలో వెలిసిన ఆంజనేయ స్వామి దేవాలయంలో బొమ్మనహల్ తహసిల్దార్ ముని వేలు మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ స్వామివారిని మొక్కుబడులు తీర్చుకున్నారు. అనంతరం ఆయనకు తీర్థప్రసాదాలు అందజేశారు.

### శ్రీ సత్యసాయి జిల్లాలో
## కోర్టులకు బాంబు బెదిరింపులు..
### పుట్టపర్తిలో తనిఖీలు చేపట్టిన పోలీసులు..



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** - శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి తో పాటు జిల్లాలోని కదిరి కోర్టులకు బాంబు బెదిరింపులు వచ్చాయి. మంగళవారం జిల్లాలోని పుట్టపర్తి, కదిరి కోర్టులను బాంబు లు పెట్టి పేల్చివేస్తామంటూ మంగళవారం ఉదయం 11:30 గంటలకు ఎల్టిటిఈ తీవ్రవాద సంస్థ నుంచి బెదిరింపులు వచ్చాయి. ఇస్లామిక్ తీవ్రవాద సంస్థల నుంచి రమీజా హుస్సేయిని @ ot mail.com పేరుతో కోర్టుకు బాంబు బెదిరింపులు వచ్చిన నేపథ్యంలో ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రాలైన పుట్టపర్తి, కదిరి పట్టణాలలో పోలీసులు అలర్ట్ అయ్యారు. పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణంలో పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తికి దేశ విదేశాల నుంచి భక్తులు ఎక్కువగా వస్తున్న నేపథ్యంలో పోలీసులు ఏంటిది స్పందించి కోర్టు ఆవరణంలో డాగ్ స్క్వాడ్ బృందంతో అణువణువు గాలించారు. ఎల్టిటిఈ నకిలీ మెయిల్ తీవ్రవాద సంస్థ నుంచి కొన్ని నకిలీ మెయిల్ ఐడి ల ద్వారా హెచ్చరికలు రావడంతో కోర్టు ఆవరణలో పోలీసులు స్లీపర్ డాగ్స్, మెటల్ డిటెక్టర్ ద్వారా కోర్టు పరిసర ప్రాంతాలను గాలించి అనుమానస్పంద వస్తువులు కనిపించలేదని తెలిపారు. ఈ సందర్భంగా పుట్టపర్తి జడ్జ్ పసపల సయ్యద్ మాట్లాడుతూ మంగళవారం ఉదయం 11:30 గంటలకు ఈ బెదిరింపు మెయిల్ వచ్చిందన్నారు. వివిధ కేసుల విచారణ నిమిత్తం కోర్టుకు వచ్చిన కక్షిదారులతోపాటు ఇతరులు ఓకింత ఆందోళనకు గురయ్యారు. గత కొన్ని రోజుల నుంచి తీవ్రవాద సంస్థల పేరుతో జిల్లాలోని వివిధ ప్రాంతాలలో బాంబులు పెట్టి పేల్చివేస్తామని నకిలీ ఇమెయిల్ వస్తున్నడంతో పోలీసులు అప్రమత్తమై ఈ మెయిల్స్ ఎక్కడి నుంచి వస్తున్నాయన్న అంశంపై ఆరా తీస్తున్నారు.



# ఐరావత వాహనంపై చంద్రమౌళీశ్వరుడు

ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణములో గవి మఠం బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. సోమవారం రాత్రి నాలుగో రోజు ఉత్సవాల్లో భాగంగా చంద్రమౌళీశ్వరుడు ఐరావత వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని అర్చకులు విరూపాక్షయ్య ఉదయాన్నే గవి సిద్దేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు జరిపారు. రాత్రి 7గంటలకు చంద్రమౌళీశ్వర స్వామి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి వాహనోత్సవానికి సిద్ధం చేశారు. అనంతరం గవి మఠం పీఠాధిపతులు శ్రీ చెన్న బసవ రాజేంద్ర స్వాముల ఆదేశాల మేరకు సహాయ కమిషనర్ గంజి





మల్లికార్జున ప్రసాద్ పర్యవేక్షణలో గవి మఠం ఉత్తరాధికారి డాక్టర్ కరి బసవ రాజేంద్ర స్వాములు, ఏజెంట్ రాజన్న గౌడ్, అర్చకులు విరూపాక్షయ్య చంద్రమౌళీశ్వర స్వామికి విశేష పూజలు జరిపి, తదుపరి ఉత్సవ మూర్తిని మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ ఐరావత వాహనం వద్దకు తీసుకెళ్లారు. అక్కడ కొలువు దీర్చి, ప్రత్యేక పూజలు జరిపి తదనంతరం స్వామి వారిని గవి మఠం ప్రాంగణం నుంచి ఎదురు బసవన్న గుడి వరకు ఊరేగించారు. ఐరావత వాహనంపై ఊరేగుతున్న చంద్రమౌళీశ్వర స్వామిని భక్తులు దర్శించుకుని తరించారు. వాహనోత్సవం లో గవి గజలక్ష్మి ( ఏనుగు ) ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వాహనోత్సవాన్ని తిరిగి గవి మఠం ప్రాంగణానికి లాగి యధాస్థానానికి చేర్చారు. ఈ కార్యక్రమంలో ఆదోని చౌక్రిమఠం పీఠాధిపతులు కళ్యాణ స్వామి, వీరశైవ సమాజం ప్రతినిధులు పాటిల్ నాగన్న గౌడ్, పాటిల్ నిరంజన్ గౌడ్, మోపిడి చంద్రమౌళి తిప్పే స్వామి, కె బసవరాజ్, సుధాకర్ రెడ్డి, విజయ్, రామ్మోహన్, డిష్ మల్లికార్జున, లోకేష్, గవి మఠం సిబ్బంది గోపాలకృష్ణ, మధు, నారాయణస్వామి, వెంకటేశులు, రఘు, కరిబసీ, గణేష్, పాటిల్ రాజశేఖర్, నీలకంత, శంకర్, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# " రైల్వే ఏరియాల్లో పెరుగుతున్న చోరీలు.."

### -కొట్టుచ్చినట్లు కనిపిస్తున్న సమన్వయ లోపం
### -పనిచేయని సి సి కెమెరాలు...
### -భయాందోళనలలో రైల్వే కుటుంబాలు..

గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: ఈమధ్యకాలంలో గుంతకల్లు రైల్వే డివిజనల్ కేంద్రంలో చోరీల సంఖ్య గ్రాఫ్ క్రమేణా పెరుగుతుంది. ఒకపక్క పనిచేయని నిఘా నేత్రాలు, మరోవైపు ఆర్ పి ఎఫ్,జి ఆర్ పి, స్థానిక పోలీసుల మధ్య సమన్వయలోపం కొట్టుకొచ్చినట్లు కనిపిస్తుంది. ఇటీవల కాలంలో రైల్వే ప్రాంతాల్లో గుర్తు తెలియని వ్యక్తుల సంచారం ఎక్కువైంది. దీంతో రైల్వే కాలనీవాసులు భయాందోళనలకు గురౌతున్నారు. గుంతకల్లు రైల్వే సౌత్, నార్త్ కాలనీలలోని ప్రాంతాలైన వివినగర్, ప్రభాత్ నగర్, హనుమాన్ నగర్,ట్విన్ లైన్, అరవింద్ నగర్, శాంతినగర్, లతోపాటు రైల్వే కుటుంబాలు అధికంగా నివసించే పోర్టర్స్ లైన్, విద్యానగర్, బెంచికొట్టాల, మొహిద్దీనాబాద్ తదితర ప్రాంతాలలో ఇటీవల కాలంలో గుర్తుతెలియని వ్యక్తులు, వివిధ కారణాలు చెబుతూ క్వార్టర్స్ లలో చొరబడి దొరికినంత దోచుకోపోతున్నట్లు కాలనీ వాసులు అంటున్నారు. ఇళ్ళల్లో, క్వార్టర్స్ లలో పురుషులులేని సమయాల్లో తాము చెత్త సేకరణ, అనాధశ్రాయాల, వృద్ధాశ్రమాల నిర్వహణకై విరాళాల సేకరణ, త్రాగునీరు అడగటం వంటి కారణాలు చెప్పడంతో మహిళలు ఇంటిలోకి వెళ్లి వచ్చేలోపు తమ పని ముగించుకుని పరార్ అవుతున్నారన్న ఆరోపణలున్నాయి. కాలనీలలో తిరగడం తాళాలు వేసిన ఇళ్ళను లక్ష్యం



చేసుకొని అదును చూసి తాళాలు పగులగొట్టి ఇళ్ళల్లో చొరబడి దొరికినకాటికి దొరికినంతగా దొంగిలించుకోపోవడం, రైల్వే పరిసరాల్లో ద్విచక్ర వాహనాల చోరీలు సైతం ఎక్కువగా జరుగుతున్నాయని రైల్వే కార్మికులు చెబుతున్నారు. గుంతకల్లు రైల్వే ప్రాంతాల్లో నిత్యం జరుగుతున్న సంఘటనలు. ఇలాంటి సంఘటనలు నిత్యం జరుగుతున్న రైల్వే అధికారులు కాలనీలలో గస్తీ ఏర్పాట్లపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోన్నారన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి.

**పనిచేయని నిఘా నేత్రాలు:** గత కొంతకాలంగా రైల్వే కాలనీలలోని ముఖ్యమైన రైల్వే కూడళ్లలో ఏర్పాటు చేసిన నిఘా నేత్రాలు (సిసి కెమెరాలు) పనిచేయడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. రైల్వే సిబ్బంది తాము వ్యక్తిగతంగా ఏర్పాటు చేసుకున్న సి సి కెమెరాలు పుటేజీల ఆధారంగా పోలీసులు విచారణలు చేస్తున్నారు.

రైల్వే అధికారులు రైల్వే ప్రాంతాల్లో ఎక్కడెక్కడ సి సి కెమెరాలు ఏర్పాటు చేశారో వాటిని పరిశీలించేందుకు ప్రయత్నిస్తే చోరీలకు పాల్పడిన విజువల్స్ కనిపించక పోవడం ఇక్కడ గమనార్హం.

ఇప్పటికైనా రైల్వే ఉన్నతాధికారులు రైల్వే కాలనీలలో గట్టి భద్రత,గస్తీ ముమ్మరం చేయడంతో పాటు సిసి కెమెరాలు పనిచేసే విధంగా, కాలనీలలో గట్టి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# అనంతపురంలో విషాదం!!

### కానిస్టేబుల్ భార్య లలిత బలవన్మరణం!!
### విడాకుల నేపథ్యంలో పలు,అనుమానాలు.
### నాలుగో పట్టణ పోలీసులు కేసు నమోదు విచారణ..

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్. అనంతపురం నగరంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. నగరంలోని ఆజాద్ నగర్ ప్రాంతానికి చెందిన లలిత (30) అనే మహిళ తన నివాసంలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. మృతురాలి భర్త మోహన్ కృష్ణ, అనంతపురం నగరంలోని ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. అయితే లలిత,మోహన్ కృష్ణ దంపతుల మధ్య గత కొంతకాలంగా విభేదాలు నెలకొన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో సుమారు ఏడాది క్రితమే ఇద్దరికీ



విడాకులు జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా వెల్లడించారు. విడాకుల అనంతరం లలిత తన కుమారుడితో కలిసి ఆజాద్ నగర్‌లో నివాసం ఉంటున్నట్లు తెలిసింది. అయితే ఏం జరిగింది, ఏ కారణాలతో లలిత ఈ అతి తీవ్రమైన నిర్ణయం తీసుకుంది అనే అంశాలపై స్పష్టత లేకపోవడంతో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. లలిత మృతిపై కుటుంబ సభ్యుల వాంగ్మూలాలు, విడాకులకు సంబంధించిన అంశాలు, వ్యక్తిగత జీవితం, మానసిక ఒత్తిడులు వంటి అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకొని పూర్తిస్థాయి విచారణ కొనసాగిస్తున్నట్లు పోలీసులు స్పష్టం చేశారు. ఈ విషాద ఘటన స్థానికంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించగా, చిన్నారిని చూసి పలువురు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు.

# వైభవంగా గవిమఠం పీఠాధిపతుల అడ్డ పల్లకి మహోత్సవం

▸▸ మొదటి పేజీ తరువాయి

తీసుకొచ్చారు. అడ్డ పల్లకి గ్రామోత్సవానికి ఒకరోజు ముందు బూదగవి మూల మఠంలో పీఠాధిపతులు బస చేయడం ఆనవాయితీ. ఉదయాన్నే విడదీ మంటపానికి చేరిన పీఠాధిపతులు చెన్న బసవ రాజేంద్ర స్వాములను గవి మఠం సహాయ కమిషనర్, మేనేజర్ గంజి మల్లికార్జున ప్రసాద్, ఉత్తరాధికారి డాక్టర్ కరి బసవ రాజేంద్ర స్వామి, ఏజెంట్ రాజన్న గౌడ్, గవి మఠం సిబ్బంది సాదరంగా ఆహ్వానించి విడిది మంటపానికి తీసుకెళ్లారు. అనంతరం అక్కడ సహాయ కమిషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్, అర్చకులు విరూపాక్షయ్య పీఠాధిపతులకు పాదపూజ చేసి స్వామి ఆశీర్వచనం తీసుకున్నారు. తదుపరి సహాయ కమిషనర్ పీఠాధిపతులను ప్రత్యేక పల్లకిలో కూర్చోబెట్టి ఆయన కాలికి బంగారు గండ పెండేరాన్ని తొడిగారు. తదనంతరం అక్కడి నుంచి మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ పీఠాధిపతులను పట్టణ పురవీధుల మీదుగా గవి మఠం వరకు ఊరేగించారు. పీఠాధిపతుల దర్శనార్థం భక్తులు రోడ్డు పొడవున బారులు తీరి స్వామి ఆశీస్సులు పొందారు. సాంప్రదాయ కళాకారుల నృత్యాలు, విశేష వేషధారణలు గ్రామోత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మైదుకూరు వారి అఘోర, శివపార్వతల నృత్యం, సనప వారు ప్రదర్శించిన ఉరుములు ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఏలే రాంపురం వీరభద్రుడి నృత్యం, ఉండ బండ వారి నందకోలు సమాల ,



గొడుగుల ప్రదర్శన, పలు రూపాల్లో బొమ్మల ప్రదర్శన చూపరులను ఆకట్టుకున్నాయి. గవి మఠం అడ్డ పల్లకి గ్రామోత్సవంలో గవి గజలక్ష్మి (ఏనుగు) ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మధ్యాహ్నం 2 గంటలకు బ్రహ్మోత్సవం గవి మఠం సంస్థానానికి చేరడంతో అడ్డ పల్లకి మహోత్సవం ముగిసింది. ఈ కార్యక్రమంలో ఆదోని చోకిమఠం పీఠాధిపతులు కళ్యాణ స్వామి, తుంకూర్ పీఠాధిపతులు షణ్ముఖ స్వామి, అల్లూరు సిద్ధ గంగ మఠం చెన్న బసవ స్వామి, ఆలయ ఈవోలు అంగడాల కృష్ణయ్య, కె. విజయ్ కుమార్, ఇన్స్పెక్టర్ వన్నూరు స్వామి, వీరశైవ సంక్షేమ సమాజం ప్రతినిధులు పాటిల్ నాగన్న గౌడ్, పాటిల్ నిరంజన్ గౌడ్, మోపిడి చంద్రమౌళి, తిప్పే స్వామి, ఎంపీ మల్లికార్జున స్వామి, గవి మఠం సిబ్బంది గోపాలకృష్ణ, మధు, నారాయణస్వామి, రఘు, వెంకటేశులు, గణేష్, కరిబసీ, లాలేష్, వడ్డెర్ల సంఘం ప్రతినిధులు, యావన్మంది భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నా ఆధార్.. నా ఇష్టం

▸▸ మొదటి పేజీ తరువాయి

## ఓకే ఐడి.. రెండు కేంద్రాలు..

అనంతపురంలో ఓ ఆధార్ సెంటర్ నిర్వాహకుడు ఎంతటి ఘనుడో ఈ కథనం చదివితే తెలిసిపోతుంది. పెద్దగా ట్రైబల్స్ జనాభా లేని ప్రాంతంలో ట్రైబల్ వెల్ఫేర్ కింద ఆధార్ నమోదు కేంద్ర అనుమతులు తెచ్చుకున్నాడు. అక్కడితోనే అతగాడు ఆగిపోలేదు సుమా.. అనంతపురం రుద్రంపేట బైపాస్ సమీపంలో ప్రైవేట్ షాపులో ఆధార్ సెంటర్ నిర్వహిస్తున్నాడు. అక్కడితో కూడా ఇతని అత్యాశ ఆగలేదు. అనంతపురం నగరంలోని ఓ ప్రధాన రహదారిలో ఒకే ఐడి పై రెండవ కేంద్రాన్ని తెరిచాడు. నియమాలు నిబంధనలు డోంట్ కేర్ అంటూ అధిక రుసుములు వసూలు చేస్తూ.. ఇష్టానుసారంగా ఎంట్రీలు చేస్తుండడం గమనార్హం.

# ఆర్టీసీ డిపోల మూసివేత ఆపాలి

## నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** విద్యుత్తు బస్సుల పేరుతో ఆర్టీసీ డిపోల మూసివేత నిర్ణయాన్ని ఏపీఎస్ఆర్టీసీ యాజమాన్యం తక్షణమే విరమించుకోవాలని నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ డిపో సెక్రెటరీ ఎం నారాయణస్వామి డిమాండ్ చేశారు. ఆర్టీసీ డిపోలను ప్రవేట్ వారికి అప్పజెప్పడాన్ని వ్యతిరేకిస్తూ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఉరవకొండ డిపో వద్ద వారు ఆందోళన చేపట్టారు. యాజమాన్యం రాష్ట్రంలోని ముఖ్యమైన 12 డిపోలలో విద్యుత్ బస్సులు మీనాకిల్ సంస్థ ద్వారా నిర్వహించాలనుకోవడం సరైంది కాదని అన్నారు. సిబ్బందిని ఇతర డిపోలకు బదిలీ చేసి పూర్తిస్థాయిలో డిపోలను ప్రైవేటు వారికి అప్పజెప్పడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర కమిటీ ఏకగ్రీవ తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ ఉదయం సర్వీసులకు వెళ్లే అసోసియేషన్ సభ్యులు ఎర్ర బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఉదయం 11గంటలకు డిపో కార్యదర్శి ఎం నారాయణస్వామి ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ ప్రతినిధులు వి వీరేష్ గౌడ్, కే సాంబశివ, సి శ్రీరాములు, జి వలి, గోవిందప్ప, గ్యారేజ్ సిబ్బంది ఎం మీరాన్ భాష, ఇక్బాల్, ఎస్ భాష, ఎస్ఎం భాష, ప్రశాంత్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# తహశీల్దార్ ఆధ్వర్యంలో డీలర్ల సమావేశం

**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం నందు మంగళవారం డీలర్ల సమావేశాన్ని తహసీల్దార్ బాలకిషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు చౌక దుకాణాల వద్ద ధరల పట్టిక తెలియజేసే బోర్డును ఉంచాలని ఆయన డీలర్లను ఆదేశించారు. దివ్యాంగులకు ప్రతి నెల 25వ తేది నుంచి నెల చివరి దాకా పంపిణీ చేయాలన్నారు. అదేవిధంగా సకలాంగులైన లబ్ధిదారులకు 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉదయం, సాయంకాలం సమయాల్లో అందుబాటులో ఉండి సరుకులను సక్రమంగా అందజేయాలన్నారు. ఏ ఒక్క లబ్ధిదారుడు సరుకులు సక్రమంగా పంపిణీ చేయలేదన్న పిర్యాదులు రాకూడదని ఆయన డీలర్లను హెచ్చరించారు. తుకాల్లలో మోసం చేయవద్దని సూచించారు. ఈ సమావేశంలో సిఎస్డిటి రాజశేఖర్, డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు రఫీ, ఉపాధ్యక్షుడు మారుతి, మండల డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ అంబాసిడర్లకు పీపీఈ (సేఫ్టీ) కిట్లు అందజేత

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక బెలుగుప్ప సచివాల కేంద్రం నందు ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఏవో కృష్ణా నాయక్, బెలుగుప్ప సింగల్ విండో చైర్ పర్సన్ కంచి రాముడు, పాల్గొని, సుజలాన్, సాహస ప్రాజెక్ట్ కి అధికారుల ఆధ్వర్యంలో బెలుగుప్ప గ్రీన్ అంబాసిడర్ల 8 మందికి పిపిఈ సేఫ్టీ కిట్లు (బూట్లు, మాస్క్ లు, జాకెట్లు, బ్లౌజులు) అందజేయడం జరిగింది. అనంతరం అధికారులు, నాయకులు మాట్లాడుతూ గ్రీన్ అంబాసిడర్లు ఆరోగ్యం దృష్ట్యా వారికి కిట్లను అందజేయడం జరిగిందని, తడి చెత్త, పొడి చెత్త చేతులతో తీసుకుంటే అనారోగ్యాలు గురవుతారని వారు ఆరోగ్య ప్రయోజనాలు కోసం సుజలాన్ మరియు సాహస వారి ఆధ్వర్యంలో వారికి ఉచితంగా పీపీఈ సేఫ్టీ కిట్లను అందించడం జరిగిందన్నారు. మండలంలో రెండు గ్రామాలను సుజలాన్, సాహస్ కంపెనీలు పైలెట్ ప్రాజెక్టుల కింద (బెలుగుప్ప, తగ్గుపర్తి) గ్రామాలను తీసుకోవడం జరిగిందని, ఈ రెండు గ్రామాలు బెలుగుప్పకు 8, తగ్గుపర్తికి 4 పీపీ ఈ కిట్లను గ్రీన్ అంబాసిడర్లకు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెలుగుప్ప పంచాయతీ కార్యదర్శి మంజునాథ్, మల్లికార్జున, ఉమా శంకర్ సాహస ప్రాజెక్టు కోఆర్డినేటర్ అంబరీష్, సూపర్వైజర్ ఆంజనేయులు గ్రీన్ అంబాసిడర్లు తదితరులు పాల్గొన్నారు.



# బాలుడు అకాల మృతి

**బొమ్మనహల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండలం దర్గా హొన్నూర్ గ్రామంలో తెలుగు దేశం పార్టీ క్రియాశీల కార్యకర్త కె సి రాజు పెద్ద కుమారుడు కెసి చైతన్య(11) అకాల మరణం చెందారు. వారి కుటుంబానికి టిడిపి నాయకులు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. దర్గా హొన్నూరు తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులు ప్రభుత్వ విప్ రాయదుర్గం శాసన సభ్యులు కాలువ శ్రీనివాసులు వీరి కుటుంబానికి ఆదుకుంటామన్నారు.

# శ్రీ లక్ష్మి వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక హోమాలు



ఆలయ ప్రాంగణంలో హోమాలు నిర్వహిస్తున్న పండితులు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని స్థానిక డ్రైవర్ కాలనీలో (కనేకల్ క్రాస్) శ్రీ లక్ష్మి వెంకటేశ్వర విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా నూతన ఆలయంలో పండితులు ప్రత్యేక పూజలు ఆచరించారు. పాల్గుణ మాస శుక్లపక్షం సప్తమి మంగళవారం సూర్యోదయానికి పూర్వమే విశేష పూజలు, హోమాలు భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు. అనంతరం మకర లగ్నం నందు ఆలయ ప్రాంగణంలో మహా గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచన, గోమాత పూజ, ద్వార పూజ, యాగశాల ప్రవేశము, ప్రధాన కలశ స్థాపన, నవగ్రహ ఆరాధన, శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి మహా మంత్ర జపములు జరిపారు. తదుపరి మధ్యాహ్నం 12.30 నిమిషములకు మహా మంగళహారతి, మంత్రపుష్పం, భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. తదనంతరం సాయంత్రం 6.15 నిమిషములకు షోడశోప చార పూజలు, దీక్షా హోమము, అంకురార్పణము, వాస్తు మండలాధారణ, మూల మంత్ర జపములు, జలాధివాసం, మంత్రపుష్పం, మహా మంగళహారతి, భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ జరిపారు.

## పేరు మార్పు

నేను **ముల్లా ఖలందర్**, నివాసం: డోర్ నెం. 20/189-4, హనుమేశ్ నగర్, గుంతకల్ టౌన్, అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్. నా కుమారుని పేరు **ముల్లా ఖ్వాజా మొయినుద్దీన్** నుండి **ముల్లా మొయిన్ హసన్**గా మార్చుకున్నాను. ఈ మార్పు 11/02/2026 తేదీన నోటరీ పి. బాబు గారి సమక్షంలో ప్రమాణ పత్రం (అఫిడవిట్) ద్వారా నిర్వహించబడింది.

## CHANGE OF SUR NAME

I,BOCHU. SANKARAIAH S/o B. PEDDAKULLAYAPPA, now residing at Bathalapalli, Shri Satya Sai district, Pin-515661 BOCHU. SANKARAIAH have changed my name from to BACHA. SANKARAIAH for all future purposes. I am being called as BOCHU. SANKARAIAH all purpose



## ఇరిగేషన్ ఎన్జీవో అసోసియేషన్ డైరీ అందజేత

**అనంతపురం, మేజర్ న్యూస్ :** ఇరిగేషన్ ఎన్జీఓ అసోసియేషన్ డైరీ --2026 కార్యక్రమంలో భాగంగా.. మంగళవారం ఇరిగేషన్ ఎన్జీఓ అసోసియేషన్ 2026 సంవత్సర డైరీని అందజేశారు. ఈ కార్యక్రమం ఏపీఎన్జీఓ అసోసియేషన్ అనంతపురం నగర అధ్యక్షులు, ఇరిగేషన్ ఎన్జీఓ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ రాజస్వరూప్‌కి హెచ్ఎల్‌సి ఎస్ఈ సుధాకర్ రావుకి ఇరిగేషన్ ఎన్జీఓ అసోసియేషన్ 2026 డైరీని అందజేశారు.

**కార్యక్రమంలో పాల్గొన్నవారు:** జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, సహాధ్యక్షులు ఉమాశంకర్, ఉపాధ్యక్షులు శివనగ ప్రసాద్, హంద్రీనీవా సర్కిల్ యూనిట్ అధ్యక్షులు మహ్మద్ బాషా,కార్యదర్శి రాజేష్, ఇరిగేషన్ సర్కిల్ యూనిట్ అధ్యక్షులు నారాయణస్వామి, అనంతపురం జిల్లా వర్క్ చార్జ్ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు కుల్లాయప్ప, సభ్యులు అనిల్ కుమార్, మంజునాథ్, గోపీకృష్ణ, మల్లికార్జున, సోమరాజు, పారశారధి, విరేంద్ర బాబు, విజయ్ కుమార్, చంద్ర, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### వైభవంగా ముగిసిన శ్రీ బడప్పస్వామి

# పెద్ద దేవర జాతర



**బెలుగుప్ప, మేజర్ న్యూస్.:** మండల పరిధిలోని నరసాపురం గొల్లల దొడ్డికి చెందిన యాదవ భక్తులు 12 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే శ్రీ బడప్ప స్వామి పెద్ద దేవర జాతర మంగళవారం ముగిసింది. స్వామివారు బుదిగుమ్మ నుంచి పాదయాత్రగా ఉదయం 6గంటలకు నరసాపురం చేరుకొని అనువైన ప్రదేశంలో దేవుళ్ళను కూర్చోబెట్టి, మధ్యాహ్నం వేదవతి నదిలో జల్ది పూజ ముగించుకొని, సాయంత్రం 6గంటలకు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించడంతో పెద్ద దేవర జాతర ముగిసింది. ఈ జాతర 12 సంవత్సరాలకు ఒకసారి వస్తుందని, కావున యాదవ సోదరులు జాతరను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు.

### ఆంజనేయ స్వామి దేవాలయంలో

# ప్రత్యేక పూజలు



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండలం నేమకల్లు గ్రామంలో వెలిసిన ఆంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారి విశేషంగా పంచామృత అభిషేకం. విశేషంగా పుష్పాలంకరణ, మహా పూర్ణాహుతి, మహా మంగళహారతి ప్రాకారోత్సవము నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి మూలవిరాట్ కు వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాద్ వినియోగము, అన్న ప్రసాద్ సమస్త భక్తాదులు స్వామివారి సేవలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదమును స్వీకరించి ఆంజనేయస్వామికి అనుగ్రహం పొందాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలించే కాక కర్ణాటక ప్రాంతానికి చెందిన భక్తులు తరలివచ్చి పూజలు, అభిషేకలు చేయించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈవో నరసింహారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నోరూరించే..

# హలీం





### జిల్లాలో హైదరాబాద్ హలీం రుచులు

### ఎగబడుతున్న వినియోగదారులు

### రంజాన్ మాసంలో ప్రత్యేక వంటకం

**అనంతపురం, మేజర్ న్యూస్ ఫిబ్రవరి 24:** అనంతపురం నగరం తో పాటు జిల్లాలోని వివిధ ప్రధాన కేంద్రాలలో హైదరాబాద్ ప్రత్యేక వంటకమైన నోరూరించే హలీం ప్రత్యేకతగా నిలుస్తోంది. అనంతపురం నగరంలోని సప్తగిరి సర్కిల్ లోని మెహఫిల్ రెస్టారెంట్ తో పాటు బస్టాండ్ సమీపంలో అదేవిధంగా నగరంలోని వివిధ ప్రాంతాలలో ప్రత్యేక హలీం కేంద్రాలను ఆయారుచులను పరిచయం చేస్తూ పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. నగరంలో గతంలో ఎన్నడూ లేని విధంగా పెద్ద ఎత్తున కేంద్రాలను ఏర్పాటు చేసి హలీం వంటకం రుచులను నగరవాసులకు రుచి చూపుతున్నారు. హైదరాబాద్ వంటకం అయినప్పటికీ రంజాన్ మాసంలో ప్రత్యేకమైన వంటకం అవ్వడంతో కుల మతాలకు అతీతంగా పిల్లా పెద్ద తేడా లేకుండా ఈ వంటకం రుచిని నోరూర ఆస్వాదిస్తున్నారు.



### పోషకాల హలీం..

హలీం వంటకాన్ని రెండు వెరైటీ రకాలుగా ప్రజలకు అందిస్తున్నారు. ఇందులో భాగంగా మటన్ హలీం తో పాటు చికెన్ హలీం నోరూరించే రుచులలో అందుతుంది. ఇందులో ప్రధానంగా పోషకాలు అత్యంత మెండుగా లభిస్తున్నాయి. మటన్ మరియు చికెన్ తో పాటుగా పప్పు దినుసులను దట్టంగా దట్టించి వాటికి అదనంగా అత్యంత మసాలా రుచులను జోడించి గంటల తరబడి పొయ్యిలో బాగా వండిన తర్వాత మాస్టర్లు దానిని బలంగా పప్పు రామినట్లుగా రామి మెత్తని వంటకంగా సిద్ధం చేస్తారు. ఇందులో వేసిన వివిధ రకాల పప్పు దినుసులు మసాలాల మేలైన కలయికతో నోరూరించే హలీం తయారవుతుంది. ఇందులో వేసే పప్పు దినుసులు పోషకాలు అధిక సంఖ్యలో ఉండడంతో అత్యంత బలవర్ధకమైన వంటకం గా ఇది పేరుగాంచింది. ఒక్క హలీం సేవిస్తే గంటల తరబడి ఎలాంటి ఇతర వంటకాన్ని రుచి చూడాల్సిన అవసరం రాకుండా అత్యంత బలమైన వంటకంగా ఇది ప్రత్యేకతను చాటుకుంటుంది. అన్ని వర్గాల వారికి నోరూరించే రుచులలో హలీం ను అందిస్తున్నారు. జాఫ్రాని టర్కీ వంటి వెరైటీ రుచులు కూడా అందుబాటులోకి వస్తున్నాయి. దీనిని హలీం ప్రేమికులు అత్యంత రుచికరంగా తింటున్నారు. ఈ వంటకాన్ని రంజాన్ ప్రత్యేక మాసంలో భుజించి టేస్ట్ తెలుసుకోండి.

# ప్రగతి పథంలో గ్రామీణ బాటలు

**ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు చొరవతో బసంపల్లిలో సిసి రోడ్ల నిర్మాణం**

**భూమి పూజ చేసిన శెట్టూరు పంచాయతీ సర్పంచ్ ఉరాల కుమార్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బసంపల్లి హనుమంతరెడ్డి**



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం నియోజకవర్గ అభివృద్ధియే ధ్యేయంగా ప్రతి పల్లెను ప్రగతి పథంలో నడిపించాలనే సంకల్పంతో శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా శెట్టూరు మండలం బసంపల్లి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.

?అభివృద్ధికి భూమి పూజ : బసంపల్లి గ్రామంలో రోడ్ల అభివృద్ధి కోసం కేటాయించిన నిధులతో పనులను సర్పంచ్ ఉరాల కుమార్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బసంపల్లి హనుమంతరెడ్డి లు అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బసంపల్లి హనుమంతరెడ్డి శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించి, పనులను ప్రారంభించారు. సుమారు 10 లక్షల రూపాయల వ్యయంతో ఈ సిసి రోడ్ల నిర్మాణం చేపడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం మరియు వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించడం లక్ష్యం అన్నారు. ?చాల కాలంగా పెండింగ్‌లో ఉన్న రోడ్డు సమస్యను గుర్తించి, నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకి బసంపల్లి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. మార్కెట్ యార్డ్ డైరెక్టర్ హనుమంతరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు నాయకత్వంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని, నాణ్యతతో కూడిన పనులను సకాలంలో పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, వన్నూరు రెడ్డి, నరసింహారెడ్డి, ఐటీ వింగ్ జిల్లా నాయకులు పాలబండ్ల నవీన్ చౌదరి లు పాల్గొన్నారు.

### వివిధ కేసుల్లో పట్టుబడిన

# కర్ణాటక లిక్కర్ ధ్వంసం





**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని డిప్యూటీ కమీషనర్ అఫ్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ వారి ఉత్తర్వులు మేరకు మంగళవారం రేవతి సుబ్రమణ్యం అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, అనంతపురము వారి సమక్షంలో ఎక్సైజ్ నేరములో మొత్తం 20 కేసులలోని పట్టుబడిన కర్నాటక మద్యం 61.29లీటర్ల ప్రాపర్టీ మరియు 09 కేసులలోని పట్టుబడిన ఆంధ్ర లిక్కర్ 14.94 లీటర్ల ప్రాపర్టీ కంబదూర్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కంబదూర్ నుండి కొత్తపల్లి కి పోవు బుస్సు రోడ్ నందు గల బ్రిడ్జ్ వద్ద తారు రోడ్ పైన ప్రాపర్టీ అంతయు బోలెరో సహాయంతో ధ్వంసం చేయడమైనది. తరువాత అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్, ప్రొహిబిషన్ ఎక్సైజ్, కంబదూర్ స్టేషన్ ను సందర్శించి కోర్ట్ లో గల పెండింగ్ కేసులను కంప్లీట్ చేయవలెనని లోక్ అదాలత్ లో సాధ్యమైనంత కోర్టులో దాఖలు చేయాలని, కంబదూర్ స్టేషన్‌లో సిబ్బందికి సలహాలు సూచనలు చేశారు.

# గొడుగులు వితరణ

**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** పట్టణంలోని ఫుట్ పాత్ లపై వ్యాపారం చేసుకుంటున్న 20 మంది అక్షర, అహస్కర, లాగ్రిన్సిన్స్ సంస్థల సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎలక్ట్రికల్ ఇంజనీర్ కృష్ణదేవ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కదిరి పట్టణంలో పీఎం సూర్య ఘర్ పథకం కింద 100 సౌర విద్యుత్ త్ వ్యవస్థల స్థాపన విజయవంతంగా పూర్తి




చేసినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా వినియోగదారుల ఖాతాలో 78000 సబ్సిడీ విజయవంతంగా జమ చేయబడిందని తెలిపారు ఈ పథకం ద్వారా వినియోగదారుల విద్యుత్ ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు శుద్ధ ఇంధన వినియో గాన్ని పెంచుకుం టున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు వాలంటీర్లు అల్లా బక్షు, షాబాద్ ఖాన్, అయాజ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఏ కష్టం వచ్చినా అండగా నిలవండి: పరిటాల శ్రీరామ్

**తాడిమర్రి మేజర్ న్యూస్ :** రైతులకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా అండగా నిలవాలని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) అధ్యక్షులు, డైరెక్టర్లకు పరిటాల శ్రీరామ్ సూచించారు. రైతాంగానికి సేవ చేయడం ప్రధాన బాధ్యతగా తీసుకుని పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. తాడిమర్రి పీఏసీఎస్ అధ్యక్షుడిగా కునుకుంట్ల గ్రామానికి చెందిన వడ్డీ శ్రీనివాస్ రెడ్డి ఎన్నికైన సందర్భంగా, ఆయన అనంతపురం క్యాంపు కార్యాలయంలో శ్రీరామ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. తమకు పదవులు దక్కేలా సహకరించినందుకు శ్రీరామ్‌కు కృతజ్ఞతలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ తాడిమర్రి, బత్తలపల్లి ప్రాంతాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ఈ ప్రాంతాల్లో రైతాంగం అధికంగా ఉన్నందున వారికి అవసరమైన సేవలు అందించడంలో ఎలాంటి లోపాలు ఉండకూడదన్నారు. అర్హత కలిగిన ప్రతి రైతుకు రుణాలు మంజూరు చేయడం, వంటి అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. సొసైటీ ఆర్థిక ప్రగతితో పాటు కార్యకలాపాలు పూర్తిగా పారదర్శకంగా ఉండేలా చూడాలని, చిన్న తప్పిదం జరిగినా అది ప్రభుత్వానికి మచ్చ తెచ్చే అవకాశముందని హెచ్చరించారు. బాధ్యతాయుతంగా వ్యవహరించి రైతుల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని శ్రీరామ్ పీఏసీఎస్ ప్రతినిధులకు సూచించారు ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మండల కన్వినర్ కుచి రామ్, తెదేపా శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .



# వైయస్సార్సీపి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు

## -వైయస్ఆర్సీపీ రైతు విభాగ జిల్లా అధ్యక్షులు అండేపల్లి గాజుల రామాంజనేయులు

**కంబదూరు, మేజర్ న్యూస్ :** వైయస్సార్సీపి అనంతపురం జిల్లా రైతు విభాగ ప్రధాన కార్యదర్శిగా ఇటీవలే నియమితులైన అండేపల్లి గాజుల రామాంజనేయులు అనంతపురంలోని వైయస్సార్సీపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డిని మరియు కళ్యాణదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త తలారి రంగయ్యని సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మదినేని ఉమామహేశ్వర్ నాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు ఈ పదవులు దక్కడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు ప్రజా సమస్యలపై మరియు రైతుల సమస్యలపై పోరాడేందుకు విస్తృతంగా కృషి చేయాలని వారు ఇటీవలే నియమితులైన జిల్లా రైతు విభాగ ప్రధాన కార్యదర్శి అయిన అండేపల్లి గాజుల రామాంజనేయులుకి వారు సూచించడం జరిగింది. నాయకులు, కార్యకర్తలు, సమన్వయంతో పనిచేసి జగన్మోహన్ రెడ్డి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నేతలు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# ఆకస్మికంగా అక్షరాంధ్ర కేంద్రం తనిఖీ

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండలంలోని వంకరకుంట గ్రామం నందు అక్షరాంధ్ర కేంద్రాన్ని మంగళవారం అక్షరఆంధ్ర కేంద్రాన్ని తనిఖీ చేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ముఖ్యంగా అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా నిరక్షరాస్యతలేని ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయన్నారు. అందులో భాగంగానే సత్య సాయి జిల్లా నల్లమాడ మండలంలో నిర్వహిస్తున్న అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కేంద్రాలు వారు ఆకస్మికంగా తనిఖీ చేసి అభ్యాసకులకు పలు సూచనలు సలహాలు అందించారు. వేలు గుర్తు లేని ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడానికి అక్షరాంధ్ర కార్యకర్త పనిచేయాలని సూచించారు. అదే విధంగా పలు గ్రామ వార్డు సచివాలయాలను ఆయన తనిఖీ చేసినట్లు తెలిపారు. సచివాలయాల సిబ్బంది పనితీరు రికార్డుల పరిశీలన తదితర అంశాలను పరిశీలించినట్లు ఆయన తెలిపారు కార్యక్రమంలో డివైఎంపీడీవో హాజీ వలి, సూపర్వైజర్ సుధాకర్, ఏపీఎం గోపాల్ సీసీ శ్రీనివాసులు, అక్షరకేంద్రాల వాలంటీర్లు పాల్గొన్నారు.



# అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు

## మార్చి 1,8 తేదీలలో పరీక్ష – డిసిఓ కే. జయలక్ష్మి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు మార్చి 1, 8 తేదీలలో ప్రవేశ పరీక్ష ( బ్రాగ్ సెట్) నిర్వహిస్తున్నట్లు డిసిఒ కే. జయలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 1న ఉదయం 9 : 30 నిమిషాల నుంచి 11 గంటల వరకు 5వ తరగతి విద్యార్థులకు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నం 12 గంటల నుంచి 1:30 నిమిషాల వరకు జరుగుతాయని, ఐటిఐ, నీట్ పరీక్ష శిక్షణ కోసం 3 గంటల నుంచి సాయంత్రం 4: 30 నిమిషాల వరకు పరీక్షల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 6 తరగతి నుండి 10 వ తరగతి వరకు ఖాళీ సీట్లకు మార్చి 2న నిర్వహించాల్సిన ప్రవేశ పరీక్షను... 8వ తేదీకి రాష్ట్ర ఉన్నతాధికారులు మార్చినట్లు డిసిఓ తెలిపారు. ఈ విషయాన్ని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు గమనించాలని డిసిఓ తెలిపారు. ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు .. ఆన్లైన్లో హాల్ టికెట్లు అందుబాటులో ఉన్నాయని, తమ సెంటర్లను సరిచూసుకొని, పరీక్ష కేంద్రాలకు పరీక్ష సమయం కంటే గంట ముందే చేరుకోవాలనీ డిసిఓ తెలియజేశారు.

# 4 వ వార్డులో నూతన రోడ్డుకు భూమి పూజ

**హిందూపురం మేజర్ న్యూస్:** పట్టణ అభివృద్ధి కొరకై విడుదల చేసిన రూ. 92.50 కోట్ల పనుల్లో భాగంగా మంగళవారం 4 వ వార్డు త్యాగరాజ నగర్ లో నూతన రోడ్డు నిర్మాణానికి మంగళవారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర , బాలాజీ , మున్సిపల్ చైర్ పర్సన్ డి ఈ రమేష్ ,పట్టణ అధ్యక్షులు వెంకటేష్ , పట్టణ మాజీ అధ్యక్షులు అమర్నాథ్ ,మైనార్టీ పట్టణ అధ్యక్షులు ప్రముఖ వ్యాపారవేత్త ఆనంద ,అన్వర్ , బాబా , వార్డ్ ఇంచార్జ్ ఎన్ .టి.అశోక్ ,యూనిట్ ఇంచార్జ్ రమణ, 3వ వార్డు సీనియర్ నాయకుడు పజిల్ రెహమాన్, అబూబకర్,బూత్ ఇంచార్జ్ లు బుడప్ప, సమి ఉల్లా, శ్రీధర్, విజ్జి బాబు, రమేష్ బాబు, ప్రతిప్, నరేష్, చరణ్ ,వార్డ్ ప్రెసిడెంట్ షేరిఫ్ ,జంగీర్, ఖలీం, లీలమ్మ ,ఐటీడీపి నవీన్, నగేష్, కీర్తి ,కార్తీక్, నాగేంద్ర, బి ఎన్. మూర్తి ,సుజాత, వార్డ్ స్థానికులు పెద్దలు గోవింద రెడ్డి , వెంకట్ రెడ్డి , చైతు , సునీల్ , ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మొటుకుపల్లిలో క్షయ వ్యాధిపై అవగాహన ర్యాలీ

**కదిరి, మేజర్ న్యూస్:** క్షయవ్యాధి వారోత్సవాల సందర్భంగా పట్నంప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మొటుకుపల్లి గ్రామంలో క్షయ వ్యాధిపై అవగాహన కల్పించడం జరిగింది. రెండు వారాలకు మించి దగ్గు ఉన్న, సాయంత్రం పూట జ్వరంవస్తున్న, బరువు తగ్గిపోతున్నా, ఆకలి లేకపోయినా, గల్ల పరీక్ష చేయించుకోవాలని, ముఖ్యంగా మధుమేహ వ్యాధిగ్రస్తులు 60 సంవత్సరాలు పైబడిన వారు పాత క్షయ వ్యాధి రోగులు వారి ఇంటి లోని వారు ధూమపానం, ఆల్కహాల్ సేవించు వారు మొదలగు వారందరూ గల పరీక్ష చేయించుకోవాలన్నారు. గళ్ళ పరీక్ష, వ్యాధి నిర్ధారణ అయితే మందులు ఉచితంగా ఇస్తారు. అంతేకాకుండా పౌష్టిక ఆహారం కొరకు ప్రతి నెల రోగి యొక్క బ్యాంకు ఖాతా నందు 1000 రూపాయలు జమ చేస్తారని, ఇలా ఆరు నెలలు 6000 జమ చేస్తారని, మరిన్ని వివరాలు కోసం ఏరియా హాస్పిటల్ లో ఉన్న టి.బి యూనిట్ లో సంప్రదించవచ్చని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కదిరి టిబి యూనిట్ సూపర్వైజర్ శ్రీనివాసులు, జిల్లా పిపిఎం నాగేంద్ర, ఎం ఎల్ హెచ్ పి రమ్యశ్రీ, ఆశా లు భాగ్యమ్మ, అంజనమ్మ లు పాల్గొన్నారు.





# పశుగ్రాశం దగ్ధం

**పెద్దవడుగూరు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కాశేపల్లి గ్రామంలో సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో సుదర్శన్ రెడ్డి అనే రైతుకు చెందిన లక్ష రూపాయల విలువైన పశుగ్రాసం దగ్ధం అయింది. సుదర్శన రెడ్డి తండ్రి ముత్యాల రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

# కదిరి కోర్టుకు బాంబు బెదిరింపు

## డి.ఎస్.పి ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు

**కదిరి అర్బన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కోర్టుకు అజ్ఞాతవాసి బాంబు బెదిరింపులు పెట్టామని మెయిల్ పంపడం జరిగింది. ఈ మేరకు కోర్టు న్యాయమూర్తి జయలక్ష్మి ఆధ్వర్యంలో కదిరి డీఎస్పీ శివన్నారాయణ స్వామి పర్యవేక్షణలో పోలీసులు కోర్టు ఆవరణమంతా తనిఖీలు చేపట్టడం జరిగింది. ఇందులో వాస్తవం లేదని పోలీసులు నిర్ధారించారు. దీంతో కొంత సమయం కోర్టు కార్యకలాపాలకు అంతరాయం కలిగింది. కార్యక్రమంలో ఎస్సై లు బాబ్జాన్, నరసింహుడు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



# ఘనంగా రోటరీ క్లబ్ 121వ జన్మదిన ఉత్సవాలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని సాంస్కృతిక మండలిలో రోటరీ క్లబ్ 121వ జన్మదిన వేడుకలను రోటరీ క్లబ్ ప్రతినిధులు అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తొలుత కేక్ కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి రోటరీ క్లబ్ అధ్యక్షుడు నాగభూషణం, కోశాధికారి నరేందర్ రెడ్డి, తదితర సీనియర్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ 1905 ఫిబ్రవరి 27న అమెరికాలోని చికాగోలో యూనిటీ బిల్డింగ్స్ లో నలుగురు వ్యక్తులు సమాజసేవయే దృక్పతంగా స్థాపించిన సంస్థ ఇది అని, అంచెలంచెలుగా ఎదుగుతూ పోయి నేడు ప్రపంచంలోని రెండు వందల దేశాలలో విస్తరించి దాదాపుగా 32వేల క్లబ్బులు స్థాపింపబడి, ప్రపంచవ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నేడు ప్రపంచంలో పోలియో వ్యాధి 99.5 శాతము నిర్మూలించబడినదనగా కారణం రోటరీ ఇంటర్నేషనల్ మాత్రమే అని వాళ్ళు గుర్తు చేశారు. అదేవిధంగా ప్రపంచవ్యాప్తంగా ఎందరికో వ్యాధిగ్రస్తుల నుండి కాపాడబడుతూ యుద్ధములు జరిగినప్పుడు అక్కడ నిరాశృతులను వారికి ఆశ్రయాలు ఆహార పదార్థాలు, మందులు అందిస్తూ శాంతి స్థాపనకై ఎంతో కృషి చేస్తోంది అని తెలిపారు. అంతేకాక తల్లి పిల్లల ఆరోగ్యం పరిశుభ్రమైన మంచినీటి సౌకర్యం నిరక్షరాస్యత నిర్మూలన వంటి ఎన్నో పథకాలపై వాటి సేవలపై దృష్టి సారిస్తుందని తెలిపారు రాబోవు 10 సంవత్సరాలలో ప్రపంచవ్యాప్తంగా అక్షరాస్యతను సాధించాలని క్యాన్సర్ వంటి రోగాలపై వ్యాక్సిన్లు ప్రపంచవ్యాప్తంగా సరఫరా చేయాలని నిర్ణయించుకుందని తెలిపారు. రోటరీ క్లబ్ ధర్మవరం కూడా 1994లో ప్రారంభించి ఇప్పటివరకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించింది అందులో భాగంగా పోలియో నిర్మూలనతో పాటు విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలతో పాటు ఎన్నో ఆరోగ్య సమస్యలపై హెల్త్ క్యాంపులు నిర్వహిస్తూ దాదాపుగా 36,500మందికి క్యాటరాక్ట్ సర్జరీలు నిర్వహించి, అందరికీ సరైన చూపును ప్రసాదిస్తూ, ఎందరికో అందత్వం కలిగిన వారికి స్వర్గస్తులైన వారి నుండి కళ్ళు దానం చేయించి చూపును ప్రసాదించడం జరిగిందని తెలిపారు. క్లబ్ చేస్తున్న సేవలను మీడియా వారు కూడా ప్రజలకు తెలియజేస్తూ తమకు సహాయ సహకారాలు అందించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు.

# నెమలి పిల్లకు
# అటవీ సిబ్బంది ప్రాణరక్షణ



**తాడిమర్రి మేజర్ న్యూస్ :-** మాల్యవంతంలో మంగళవారం ఓ రైతు తన పొలానికి చుట్టూ వేసిన కంచలో చిక్కుకున్న సుమారు రెండు నెలల వయస్సు గల నెమలి పిల్లను గమనించారు. వెంటనే అప్రమత్తమైన రైతు అటవీ సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అటవీ శాఖ అధికారులు తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకుని నెమలి పిల్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పశువైద్యాధికారి యోనస్ వద్దకు తరలించారు. అక్కడ వైద్యులు నెమలి పిల్లకు విరిగిన రెక్కకు కట్టు కట్టి చికిత్స అందించారు. డాక్టర్ సూచనల మేరకు ప్రస్తుతం అటవీ సిబ్బంది పర్యవేక్షణలో నెమలి పిల్లకు ఆహారం అందిస్తూ సంరక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఎం. మల్లికార్జున, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు వెంకటరమణ, గిరీష్ పాల్గొన్నారు. అటవీ సిబ్బంది మీడియా ద్వారా తాడిమర్రి మండల గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎక్కడైనా అడవి జంతువులు గాయపడిన లేదా చిక్కుకున్న సందర్భాల్లో వెంటనే దాడితోట బీట్ ఆఫీసర్ జి. వెంకటరమణ (ఫోన్ నంబర్: 9440082805) కు సమాచారం ఇవ్వాలని కోరారు. రాబోయే ఎండాకాలంలో నీటి ఎద్దడి కారణంగా అడవి జంతువులు, పక్షులు ఆహారం మరియు నీటి కోసం పంట పొలాల వద్దకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అలాంటి సందర్భాల్లో వాటికి ఎలాంటి హాని తలపెట్టకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అడవి జంతువులను వేటాడటం, వాటి మాంసం కోసం ఉచ్చులు వేయడం, వలలు పన్నడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. అడవి జంతువులను సంరక్షించడం మనందరి సామూహిక బాధ్యత అని అటవీ శాఖ అధికారులు స్పష్టం చేశారు.

## డబ్బుంటే కాదు...
## సహాయం చేసే మనసుంటే చాలు



గోరంట్ల, మేజర్ న్యూస్ : ఎదుటివారికి సహాయం చేయాలంటే డబ్బు ఉంటే మాత్రమే కాదు, సహాయం చేసే మంచి మనసు కూడా అవసరమని గోరంట్ల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నైట్ వాచ్మెన్ ఫక్రోద్దీన్ నిరూపించారు. గోరంట్ల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు 100రోజుల ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది విరాళాలతో ప్రతిరోజు సాయంత్రం విద్యార్థులకు అల్పాహారం అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రెండు రోజుల పాటు నైట్ వాచ్మెన్ ఫక్రోద్దీన్ పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందజేశారు. తన మంచి మనస్సును చాటుకున్నారు. చిన్న ఉద్యోగంలో ఉన్నప్పటికీ విద్యార్థుల పట్ల ప్రేమాభిమానంతో ముందుకు వచ్చి సేవ చేయడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి ఈశ్వర్ ప్రసాద్ మరియు అధ్యాపక బృందం ఆయనను అభినందించారు.

## ఎంఈఓ 1- 2లకు ఓరియంటేషన్ ప్రోగ్రాం..



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్** ఉమ్మడి అనంతపురం, ఉమ్మడి కర్నూలు జిల్లాల ఎంఈఓ 1, ఎంఈఓ 2 లకు జి ఎఫ్ ఎల్ ఎన్, కెపాసిటీ బిల్డింగ్ అంశాల మీద ఓరియంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రాం మంగళ, బుధ వారాల్లో రీజినల్ ట్రైనింగ్ సెంటర్ కొర్రపాడు విజయభారతి బి.ఎడ్ కాలేజ్ లో రెండు రోజుల రెసిడెన్షియల్ శిక్షణా కార్యక్రమం జరుగుతోంది.



ఇందులో ప్రధానంగా ఎఫ్ ఎల్ ఎన్ ఫలితాలను మెరుగుపరచడంలో ఎంఈఓ ల నాయకత్వ పాత్ర పై శిక్షణ, సీఆర్పీలు, పాఠశాల బృందాలకు మార్గ నిర్దేశం చేయడం వంటి అంశాల మీద శిక్షణ కార్యక్రమం జరుగుతోంది. ఈ శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలించడానికి స్టేట్ అబ్జర్వర్ వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అనంతపురం ,సత్యసాయి, కర్నూలు ,నంద్యాల జిల్లాల అన్ని మండలాల ఎంఈఓ వన్, ఎంఈఓ 2 లు పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి అనంతపురం, పెనుగొండ ఉప విద్యాశాఖ అధికారులు శ్రీనివాసరావు, జాన్ రెడ్డప్ప, బుక్కపట్నం డైట్ కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ, సమగ్ర శిక్ష సీఎంవో చంద్రశేఖర్, హెడ్మాస్టర్ రామాంజనేయులు, రిసోర్స్ పర్సన్ లు రంగనాయకులు, సురేష్, నాగరాజు, మహేష్ ,సి నారాయణ, శైలజ, ఎస్ గోవిందప్ప, రుతు పూర్ణ రెడ్డి, సి అమరేంద్ర , ఎంకె నబి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించడానికి
## డబ్బు ఇవ్వలేదని రైలు కిందపడి వ్యక్తి మృతి



**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్ :** పట్టణంలోని కేతిరెడ్డి కాలనీలో రైల్వే పెన్షన్ వర్కర్ గా పనిచేస్తున్న దేబా మండల్ (19) తాగుడుకు బానిసైన అమ్మకు ఫోన్ చేసి మద్యం సేవించడానికి డబ్బులు అడిగాడు. కానీ అమ్మ తిరస్కరించడంతో, మనస్థాపం చెంది, తాగిన మైకంలో ఓ గూడ్స్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. రైల్వే కీ మాన్ గమనించి హిందూపురం రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. తదుపరి శవాన్ని గుర్తించిన కుటుంబ సభ్యులు ద్వారా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. అనంతరం పోస్టార్టం తదుపరి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. హిందూపురం రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతి చెందిన వ్యక్తి వెస్ట్ బెంగాల్ నివాసిగా గుర్తించడం జరిగిందని వారు తెలిపారు.

## మతిస్థిమితం లేని గృహిణి చెరువులో పడి మృతి



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని మాధవ నగర్ కు చెందిన చంద్రశేఖర్ భార్య పూజారి విజయలక్ష్మి (37) మతిస్మిమితం లేకపోవడంతో పట్టణంలోని ఒకటో మరో చెరువు వద్ద చెరువులో పడి ఆత్మహత్య చేసుకుంది. స్థానికులు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వగా, పోలీసులు అక్కడికి చేరుకొని, మృతదేహాన్ని బయటికి తీసి ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు. అనంతరం ఫోటోలో సోషల్ మీడియాలో తెలపడంతో, సోషల్ మీడియా ద్వారా కనుగొన్న కుటుంబ సభ్యులు మృతి చెందిన వారు విజయలక్ష్మి అని గుర్తించారు. అనంతరం మృతురాలి నాన్న చంద్రశేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. మృతురాలు భర్త 15 సంవత్సరాల కిందటే వదిలి వెళ్ళిపోయాడు. కూతురు పదవ తరగతి చదువుతోంది. భర్త వదిలి వెళ్ళిన తర్వాత తండ్రి వద్ద జీవనం కొనసాగిస్తూ వచ్చింది.

## ఘనంగా ప్రారంభమైన శాప్ జిల్లా స్థాయి సైక్లింగ్ ఎంపికలు
### వన్ టౌన్ ఎస్ఐ ఉమాదేవి, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కిషోర్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలో శాప్ జిల్లా సాయి సైక్లింగ్ ఎంపికలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథులుగా వచ్చిన వన్ టౌన్ ఎస్ఐ ఉమాదేవి, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కిషోర్, స్కూల్ గేమ్స్ కార్యదర్శి లక్ష్మీనారాయణ జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఎంపికలు కాలేజీ సర్కిల్ నుంచి ప్రియదర్శిని స్కూల్ వరకు నిర్వహించామని తెలిపారు. విజేతలకు ఈ నెల 28 నుంచి మార్చి 1వ తేదీ విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా రాధికార సంస్థ శిక్షకులు ఓం ప్రకాష్, ప్రతాప్, అసేంట్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇష్టపడి చదవాలి
### ప్రధాన ఉపాధ్యాయురాలు - లక్ష్మీనారాయణమ్మ



రొద్దం, మేజర్ న్యూస్ : విద్యార్థులు కష్టపడి, ఇష్టపడి చదువుకొని మంచి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీనారాయణమ్మ విద్యార్థులకు సూచించారు. జరగబోయే పది పరీక్షల్లో శ్రద్ధగా చదువుకొని బాగా రాసి ప్రతి ఒక్కరు ఉత్తీర్ణులై పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన వందరోజుల ప్రణాళికలో భాగంగా దాతల సహకారంతో ఏర్పాటు చేసిన స్నాక్స్ ను విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ కొల్లాపురమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు.



**మడకశిర, మేజర్ న్యూస్ :** నియోజకవర్గానికి సరిహద్దు ప్రాంతమైన కర్ణాటక రాష్ట్రం మధుగిరి తాలూకా మీడిగేశి మండలం గొల్లపల్లిలో వెలసిన శ్రీ కొల్లాపూరమ్మ అమ్మవారిని మంగళవారం వైస్సార్సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నీలకంఠాపురం తిప్పేస్వామి కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. 2029 సార్వత్రిక ఎన్నికలలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అదే విధంగా మడకశిర నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఈరలక్కప్ప గెలుపొందాలని వారు ఆకాంక్షిస్తూ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# అనంత బాలోత్సవంలో సత్తా చాటిన సెయింట్ ఆన్స్ విద్యార్థులు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఈనెల 21 ,22 తేదీలలో జిల్లా కేంద్రంలోని ఎస్ఎస్ బిఎన్ కళాశాలలో నిర్వహించిన ఆరవ బాలోత్సవ పిల్లల పండుగలో సెయింట్ ఆన్స్ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు వివిధ విభాగాలలో తమ ప్రతిభతో సత్తా చాటి ప్రోత్సాహక బహుమతులను గెలుపొందారు. బహుమతులు గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులను మంగళవారం స్థానిక సెయింట్ ఆన్స్ పాఠశాలలో ప్రిన్సిపల్ సిస్టర్ సెల్వా మేరి, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సిస్టర్ సెల్వ మేరీ మాట్లాడుతూ అనంత బాలోత్సవ పిల్లల పండుగలలో సెయింట్ ఆన్స్ విద్యార్థిని ,విద్యార్థులు వ్యాస, కథ, కవితా రచనలు, నాటక, నృత్య, వేషధారణలతో ఆకట్టుకునే బహుమతులు గెలుపొంది.. పాఠశాలకు మంచి గుర్తింపు తెచ్చారని కొనియాడారు. కథా రచనలో తొమ్మిదో తరగతి విద్యార్థి వరు ణ్ సాయి, పదవ తరగతి విద్యార్థిని శైలజ, సైన్స్ ఎగ్జిబిషన్లో తొమ్మిదవ తరగతి విద్యార్థి జోయ ప్రథమ బహుమతి, మ్యాప్ పాయింట్ లో పదవ తరగతి విద్యార్థిని హర్షిని, హేమనీ, పార్థసారథి, చిత్రలేఖనంలో 9వ తరగతి వరుణ్ సాయి, ద్వితీయ బహుమతి, కవితా రచనలు తొమ్మిదవ తరగతి విద్యార్థిని సాహిత్య తృతీయ బహుమతి, వేస్ట్ టు బెస్ట్ తొమ్మిదవ తరగతి శశికుమార్, విచిత్ర వేషధారణలో 10వ తరగతి విద్యార్థిని ఆలీషా, ఫోక్ డాన్స్ లో ఆరవ తరగతి చెందిన స్నేహ, రిషిత, యశ్విత, మహిమా శ్రీ, శాలిని, అభిజ్ఞ, దీక్షితలు ప్రోత్సాక బహుమతులు అందుకోవడం.. పాఠశాలకు ఎంతో గర్వకారణం అని ఆమె తెలిపారు. పాఠశాల విద్యార్థులు భవిష్యత్తులో.. జిల్లా, రాష్ట్ర, దేశ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి మంచి బహుమతులు పొందాలని ప్రిన్సిపల్ సూచించారు.



# విద్యుత్ బస్సులను ఆర్టీసీ సంస్థనే నడపాలి



**కదిరి, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో 12 డిపోలనందు ఏపీఎస్ఆర్టీసీ స్థలాలను, విద్యుత్ బస్సులను ప్రైవేటు వారు నడపాలని తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా మంగళవారం నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కదిరి డిపో వద్ద మొదటి డ్యూటీ నుంచి ఎర్రబ్యాడ్జి లతో నిరసన తెలియ జేసి గేట్ ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్.వి.రమణ హాజరై మాట్లాడుతూ విద్యుత్ బస్సులను కూడా ఆర్టీసీ సంస్థ నే నడిపి, ఉద్యోగుల ప్రయోజ నాలకు రక్షించాలని కోరారు. ఈ ధర్నాలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఓబులేసు, రామకృష్ణ, బైరిశెట్టి, అలాం, ఆంజనేయులు, మల్లికార్జున, సాయినాథ్, ఉత్తన్న, మహిళా ఉద్యోగులు లక్ష్మి ప్రసన్న, లక్ష్మీదేవమ్మ తదితరులు పాల్గోని, ప్రభుత్వ విధానాలకు నిరసన వ్యక్తం చేశారు.

# ముగిసిన యూటీఎఫ్ ఇన్కమ్ టాక్స్ అసెస్మెంట్ సేవలు

కదిరి, మేజర్ న్యూస్: కదిరి డివిజన్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్జీవో హోం నందు ఈనెల 2నుంచి మంగళవారం వరకు 23 రోజుల పాటు కదిరి ప్రాంతంలో 10 మండలాల ఉద్యోగ , ఉపాధ్యాయులతో పాటు జిల్లాలోని మండలాల దాదాపు 720 ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఆన్లైన్, ఆఫ్లైన్ సేవలను అందించారు. యూటీఎఫ్ హక్కుల బాధ్యతలతో పాటు సామాజిక స్ఫృహలో భాగంగా ఇటువంటి కార్యక్రమాలు చేసి ఉద్యోగ ఉపాధ్యాయులకు ఎంతగానో సహాయ సహకారాలు అందించడం అభినందించదగ్గ విషయమని పలువురు తెలియజేశారు. ఈ కాలంలో ఇన్కమ్ టాక్స్ అదునుగా కొన్ని ఇంటర్నెట్ షాపులు అవగాహన లేక ఎక్కువ మొత్తాన్ని వసూలు చేయడమే కాక కొన్ని లోపాల వల్ల రెండు,మూడు సార్లు నెట్ షాపుల వెంబడి తిరిగే వాళ్ళ మని యూటీఎఫ్ ఉపాధ్యాయుల అన్ని పరిశీలించి ఎటువంటి పొరపాట్లు లేకుండా సంబంధిత అధికారులు ఒకేసారి ఆమోదించేలా ఇన్కమ్ టాక్స్ ఉచిత సేవలు అందించడం చాలా ఉపయోగకర మని పలువురు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శులు మల్లికార్జున, రవి వర్ధన్ రెడ్డి, యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ తాహెర్ వలి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు సునీల్ కుమార్, మున్సిపల్ సబ్ కమిటీ సభ్యులు మధుసూదన్, జిల్లా సిపిఎస్ సబ్ కమిటీ సభ్యులు సంతోష్ కుమార్, జిల్లా క్రీడా కమిటీ కన్వీనర్ ఆజమ్ బాషా, సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి, వివిధ మండలాల యూటీఎఫ్ నాయకులు నాగరాజు,నజీర్,మనోహర్, లక్ష్మీ ప్రసాద్,రమణ నాయక్,భార్గవ్, బ్రహ్మేంద్ర, జయ శంకర్, రెడ్డి రాజేష్, ఖాదర్ బాషా,వెంకట్ నారాయణ రెడ్డి, హేమసుందర్ రెడ్డి, సుధాకర్, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.



# గుడ్డాలపల్లిలో గ్రామంలో దూడల ర్యాలీ విజయవంతం

**శాస్త్రీయ దూడల పెంపకంపై రైతులకు అవగాహన**

**గార్లదిన్నెమేజర్ న్యూస్ :** మండలం గుడ్డాలపల్లి గ్రామంలో దూడల ర్యాలీ ఘనంగా నిర్వహించబడింది. కార్యక్రమాన్ని సంయుక్త సంచాలకులు డా. ప్రేమ్చంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శాస్త్రీయ దూడల పెంపకం విధానాలు, కొలస్ట్రమ్ పాలు ప్రాముఖ్యత, క్రమం తప్పని డీవార్మింగ్, తగిన మోతాదులో పాలు మరియు కాన్సంట్రేట్ ఆహారం అందించడం వంటి అంశాలపై రైతులకు వివరించారు.దఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డా. వెంకటేష్ గారు సీమెన్ ప్రాముఖ్యతను తెలియజేయగా, డిప్యూటీ డైరెక్టర్ డా. రమేష్ రెడ్డి ఆడ దూడల పెంపకం వల్ల రైతులకు కలిగే ఆర్థిక లాభాలను వివరించారు. డా. ఉషా ఉత్తమ నిర్వహణ పద్ధతులపై సూచనలు అందించారు. అసిస్టెంట్ డైరెక్టర్ డా. పద్మనాభం గర్భిణీ పశువుల సరైన పోషణ అవసరాన్ని వివరించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి రమేష్ మాట్లాడుతూ.. ర్యాలీలో మొత్తం 50 దూడలు పాల్గొన్నాయి. వాటిలో ఉత్తమ మూడు దూడలను ఎంపిక చేసి రైతులకు బహుమతులు అందజేశారు. పాల్గొన్న రైతులకు మినరల్ మిక్చర్ బ్లాకులు, కాల్షియం లిక్విడ్స్ మరియు 2 లీటర్ల పాల డబ్బాలు పంపిణీ చేశారు.



# మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

## ఏవో వెంకట కుమార్

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము రూరల్ మండలం కామరుపల్లి , కురుగుంట గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం ఏవో ఏ.వెంకట్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. సందర్భంగా రైతు సాగుచేసిన మొక్కజొన్న పంటకు సోకుతున్న తెగుళ్లను.. ఏవో వెంకట కుమార్ పరిశీలించి మాట్లాడుతూ రబీ సీజన్ లో సాగుచేసిన మొక్కజొన్న పంటలో కత్తెరపురుగు క్లోరాంట్రోనిలిప్రోల్ 0.5 ఎం ఎల్ లేదా ఇమేమేక్టిన్ బెంజోయేట్ 0.5 గ్రాములకు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని రైతులకు ఆయన సూచించారు. యూబారైజెషన్ అఫ్ కిసాన్ డ్రోన్ యాప్ ను ప్రతి రైతు తమ ఫోన్ లో ఇన్స్టాల్ చేసుకోవాలని సూచించారు.ప్రతి రైతు దగ్గరలో గల రైతు సేవా కేంద్రానికి వెళ్లి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం వల్ల ప్రతి రైతుకు 11 అంకెల రైతు విశిష్ట సంఖ్య ప్రతి రైతుకు కేటాయించడం జరుగుతుందని, ఈ రైతు విశిష్ట సంఖ్యను ఆధారంగా పీఎం కిసాన్ ఎరువులు పురుగుమందులు ఇతర సబ్సిడీలు అందజేయడం జరుగుతుందని ఏవో తెలిపారు. ప్రతి రైతు రబీ సీజన్ లో సాగుచేసిన పంటను క్రాప్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు. ప్రతి రైతు కూడా పంట నమోదును రైతులే నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు మురళీకృష్ణ,యు.భాగ్యశ్రీ, గ్రామ ఉద్యాన సహాయకులు లోకేశ్వరి, యంపిఈఓ రేష్మ, గ్రామ రైతులు పాల్గొన్నారు.




# జూదరులు అరెస్ట్

**నల్లమాడ, మేజర్ న్యూస్:** మండలంలోని రెడ్డి పల్లి గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న ఐదు మందిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై సతీష్ బాబు తెలిపారు. పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో ఎస్ఐతో పాటు పోలీస్ సిబ్బంది దాడులు నిర్వహించారు. దాడుల్లో రూ. 4800 నగదును స్వాధీనం చేసుకొని, ఐదు మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. దాడులలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, రంగా యాదవ్ ఉన్నారు.



# పెద్దమ్మ అమ్మవారి హుండీ ఆదాయం లెక్కింపు

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** స్థానిక పాతఊరిలోని పెద్దమ్మ తల్లి దేవాలయ వార్షిక హుండీ ఆదాయాన్ని గ్రామ పెద్దలు, దేవాలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో లెక్కించడం జరిగింది. ప్రతి ఏటా మహాశివరాత్రి ఉత్సవాల అనంతరం 10 రోజులు పిదప దేవాలయం ఉండిని లెక్కించడం జరుగుతుందని, అందులో భాగంగా గత మహా శివరాత్రి నుండి ప్రస్తుత మహాశివరాత్రి వరకు దేవాలయానికి భక్తులు సమర్పించిన కానుకలు, నగదు లెక్కించడం జరిగిందని వార్షిక ఆదాయం గా రూ.53,476 నగదు, 630 గ్రాముల వెండి ఆభరణాలు అమ్మవారికి భక్తులు సమర్పించుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రమేష్ బాబు, కరణం ప్రభాకర్, కోట్ల భాబి, సోమల ప్రకాష్ నాయుడు, వేలూరి సూర్యనారాయణ, వెంకటనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు దామోదర్ రాజు, పూజారి పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.



# చెరువులకు నీరు అందించే విధంగా సీఎం దృష్టికి తీసుకెళ్తాం

**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** చెరువులకు నీరు అందించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళ్తామని మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ అన్నారు. రైతు సంఘం ఆధ్వర్యంలో 5 వ రోజు దీక్షలకు మాజీ ఎమ్మెల్యే మరియు వారి మిత్రబృందం, బీఎస్పీ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. గుంతకల్ మున్సిపాలిటీ కార్యాలయం దగ్గర రాగులపాడు కాలువ ద్వారా గుంతకల్లు మండలంలోని చెరువులకు నీరు ఇచ్చి పనులకు నిధులు కేటాయించాలని ఉద్దేశంతో రైతు సంఘం ఆధ్వర్యంలో నాగసముద్రం గ్రామ రైతులు దీక్షలు చేపట్టడం జరుగుతుంది. ఈ దీక్షలను ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గుంతకల్లు పట్టణంలో రైతుల ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి సమస్యను అదేవిధంగా 12 చెరువులకు నీళ్లు ఇచ్చే విధంగా ఇందులో భాగంగా ఇప్పుడు జరుగుతున్నటువంటి అసెంబ్లీ సమావేశాలలో గుంతకల్లు నియోజకవర్గానికి బడ్జెట్ కేటాయించి 12 చెరువులకు నీళ్లు అందించే విధంగా గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు గారి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గోవిందు, వీరభద్రస్వామి, గోపీనాథ్, మహేష్, గౌస్ రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రైల్వే కాలనీలను పరిశీలించిన డి ఆర్ ఎం గుప్తా..

-అప్రమత్తంగా ఉండాలని ఆదేశం...

**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:**గుంతకల్లు రైల్వే జంక్షన్ కేంద్రంలోని పలు కాలనీలలో డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తా సందర్శించారు. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లులో సోమవారం తెల్లవారుఝామున రైల్వేకాలనీలలోని ప్రభాత్ నగర్ (మొహిద్దీనాబాద్ )లో మూడు రైల్వే క్వార్టర్స్ లలో జరిగిన చోరీల నేపధ్యంలో మంగళవారం ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి చోరీలు జరిగిన క్వార్టర్స్ లను,పరిసర ప్రాంతాలను పరిశీలించారు.ఈసందర్భంగా బాధితులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు.సంబంధిత శాఖాధికారులతో కలిసి కాలనీల పరిస్థితిని సమీక్షించారు.పరిశీలన సందర్భంగా సిబ్బంది నివాస క్వార్టర్స్ పరిసరాల్లో పెరిగిన ముళ్లపొదలు, కలుపు మొక్కలను తక్షణమే తొలగించాలని డి ఆర్ ఎం గుప్తా అధికారులకు ఆదేశించారు. కాలనీలలో సరిపడా వీధిదీపాలను ఏర్పాటు చేయాలని సూచించారు. సమగ్ర పర్యవేక్షణ కోసం కాలనీ ప్రాంతాల్లో తగిన భద్రతా, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత అధికా



రులను ఆయన ఆదేశించారు. ఈకార్యక్రమంలో సీనియర్ డి ఇ ఎన్ కో-ఆర్డినేషన్ జి బి ఎస్ శ్రీనివాస్, సీనియర్ డిఇఇ కె.శ్రీనిభాస్, డి ఎస్ సి ఆకాశ్ కుమార్ జైస్వాల్, ఆయా విభాగాల కు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు సీనియర్ సబార్డినేట్లు తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# తాగునీటి సమస్య పరిష్కారానికి, రోడ్ల నిర్మాణానికి నిధులు ఇవ్వండి

- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులకు వినతులు అందజేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాప్తాడు నియోజకవర్గంలో తాగునీరు సమస్య, రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత మంగళవారం అమరావతిలోని.. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, వివిధ శాఖల మంత్రులను... కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతమ్మ మాట్లాడుతూ వేసవి కాలం మొదలైన నేపథ్యంలో నియోజకవర్గంలో తాగునీటి సమస్య తీవ్రంగా మారనుందని.. గ్రామస్థులు ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. కొన్ని గ్రామ పంచాయతీల్లో అత్యవసర నీటి సరఫరా పనులను అమలు చేయడం కోసం సీపీడబ్ల్యూఎస్ కు నిధులు మంజూరు చేయాలని కోరారు. అనంతపురము రూరల్ మండలములోని 27 గ్రామాలకు, ఆత్మకూరు మండలములోని 25 గ్రామాలకు ఇస్తున్న సమగ్ర సురక్షిత మంచినీటి పథకం ఇంతవరకు సత్యసాయి నీటి పథకంపై ఆధారపడి ఉన్నారు. పథకం ఏర్పాటు చేసి 30 సంవత్సరాలైనా.. ఇప్పటికీ అంతరాయాలు కొనసాగుతున్నాయన్నారు. ఈ 52 గ్రామాలకు గాను రూ.50కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే అనంతపురము రూరల్ మండలంలోని 12గ్రామాలకు, రాప్తాడు మండలంలోని 26 గ్రామాలకు ఇంత వరకు సరైన నీటి సౌకర్యం లేక తాగునీటికి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. అనంతపురం రూరల్ ప్రాంతాల్లో సమ్మర్ స్టోరేజి ట్యాంకును, పైపు లైనుల మరమ్మత్తులు చేయడంతో పాటు 2ఎం.ఎల్.డి. స్లో సాండ్ ఫిల్టర్ల స్థానంలో 6ఎంఎల్.డి. రాపిడ్ సాండ్ ఫిల్టర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకు రూ.55కోట్లు అవసరం ఉంటుందన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాల్లో అన్ని గ్రామాలకు తాగునీటి అవసరాలకు గొల్లపల్లి రిజర్వాయర్ నుండి సీపీడబ్ల్యూఎస్ పథకం నిర్మాణానికి రూ.180 కోట్లు మంజూరు చేయాలని కోరారు. దీంతో పాటు రామగిరి, కనగానపల్లె, సీ.కే.పల్లి, రాప్తాడు, ఆత్మకూరు మండలాల్లోని కొన్ని గ్రామాల్లో రోడ్లు చాలా దయనీయ స్థితిలో ఉన్నాయన్నారు. దీని వలన చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇక్కడ రోడ్ల పునర్నిర్మాణం కోసం రూ.11.50 కోట్లు రూపాయలు అవసరం ఉన్నందున నిధులు మంజూరు చేయాలని కోరారు. దీనిపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించారు. తాగునీటి అవసరాలు తీర్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలాలలో జలజీవన్ మిషన్ క్రింద చేస్తున్న పనులకు సంబంధించిన బిల్లులతో పాటు ఈ రూ.11.50కోట్ల రోడ్డు పనులకు అనుమతులు మంజూరు చేస్తానని, గతంలో అడిగిన రోడ్డు పనులను వెంటనే ప్రారంభించవచ్చని హామీ ఇచ్చారు.రాప్తాడు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు, అలాగే సమస్యలపై ఎమ్మెల్యే పరిటాల సునీత పలువురు మంత్రులను కలిసి వినతి పత్రాలు అందజేశారు. అసెంబ్లీ లాబీలోనే మంత్రి నారా లోకేష్ ని కలిసి ఆత్మకూరు మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలకు ఆడిటోరియం, కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం రూ.60లక్షల నిధులు కేటాయించాలని కోరారు. ఆత్మకూరు మండలంలో ఎస్సీ ఎస్టీ జనాభా ఎక్కువగా ఉండటం వలన అంబేద్కర్ గురుకుల పాఠశాల మంజూరు చేయాలని, ఫైనాన్స్ డిపార్ట్మెంట్లో పెండింగ్ లో ఉన్న ననసకోటలో ఎంజేపీ బాలికల గురుకుల జూనియర్ కాలేజ్ ఫైల్ క్లియర్ చేయాలని కోరారు. రామగిరి మండల కేంద్రంలో జూనియర్ కళాశాల కోసం హాస్టల్ మంజూరు చేసి భవన నిర్మాణానికి రూ.2.50 కోట్ల నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. మరో మంత్రి మండ్లి రాంప్రసాద్ రెడ్డిని కలిసి కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండల కేంద్రాల్లో అసంపూర్తిగా ఉన్న స్పోర్ట్స్ స్టేడియంలను పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఆత్మకూరు మండలంలో నూతన స్టేడియం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి జనార్దన్ రెడ్డిని కలిసి అనంతపురం బైపాస్ - కనగానపల్లి రోడ్డుకు రూ.30కోట్లు, కనగానపల్లి-చిగరచెట్టు రోడ్డుకు రూ.20కోట్లు, ధర్మవరం-కళ్యాణ దుర్గం రోడ్డులకు రూ.22కోట్లు, అనంతపురం-చిగిచెర్ల రోడ్డుకు రూ.18కోట్లు మంజూరు చేయాలని కోరారు. దీనిపై మంత్రులు సానుకూలంగా స్పందించారు. అధికారులతో మాట్లాడి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

## డేటా సేకరణలో సాంకేతికత వినియోగించాలి..



**పుట్టపర్తి, మేజర్ న్యూస్:** - రాబోవు జన గణనను పకడ్బందీగా నిర్వహించడం, డేటా సేకరణలో సాంకేతికత వినియోగం మరియు క్షేత్రస్థాయి విధుల్లో తప్పులు దొర్లకుండా అధికారులు పూర్తి అవగాహన పెంచుకోవాలని శ్రీ సత్య సాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రమైన పుట్టపర్తి సమీపం లోని సంస్కృతి స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో జనగణన 2027 ప్రక్రియపై మూడు రోజుల రాష్ట్రస్థాయి శిక్షణ కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ ప్రారంభించారు. జనగణన ప్రక్రియలో డేటా సేకరణ అత్యంత కీలకమని అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని దిశా నిర్దేశం చేశారు. నేటి నుంచి ఈ నెల 26 వరకు మూడు రోజులపాటు శిక్షణ కొనసాగు తుందన్నారు. కార్యక్రమంలో జిల్లాలోని ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఏఎస్ఓలు, టిపివోలు మరియు కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.



## అక్రమంగా నిల్వ ఉంచిన
# పేలుడు పదార్థాలు స్వాధీనం



**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణ పరిధిలోని శివాపురం సమీపంలోగల గొల్ల బాలాజీ వ్యవసాయ భూమిలో అక్రమంగా నిల్వ ఉంచిన పేలుడు పదార్థాల స్థావరంపై మంగళవారం పట్టణ సీఐ సుబ్రహ్మణ్యం, ఎస్ఐ లావణ్య మరియు సిబ్బందితో కలిసి అక్రమంగా నిల్వ ఉంచిన పేలుడు పదార్థాల స్థావరంపై పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో జెలటిన్ స్టిక్స్ 450, ఎలక్ట్రికల్ డే టోనేటర్లు 22 వేలు, సేఫ్టీ ఫ్యూజ్ వైర్ 15 బాక్సులు, డేటో నేటింగ్ వైర్ రెండు బాక్సులు, 45 కిలోల బరువు గల యూరియా సంచి, ఎక్సెల్ ట్యూబ్స్ 20 బండిల్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ సుబ్రహ్మణ్యం తెలిపారు.

## ముగిసిన గుడిబండ వీరాంజనేయ జాతర.



**కుందుర్పి, మేజర్ న్యూస్** మండల పరిధిలోని వడ్డె పాళ్యెం గ్రామంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న శ్రీగుడిబండ ప్రత్యక్ష వీరాంజనేయ జాతర కార్యక్రమం మంగళవారం ముగిసింది.జల్లి కార్యక్రమం తో సోమవారం ప్రారంభమైన గుడిబండ వీరాంజనేయ జాతర కార్యక్రమం సోమవారం ఉట్లమాను కార్యక్రమంతో ముగిసింది. గ్రామప్రజలు కోరిన కోరికలు తీర్చే దేవుడిగా కొలిచే గుడిబండ ప్రత్యక్ష వీరాంజ నేయ జాతర కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగిన విషయం తెలిసిందే.అందులో భాగంగా మంగళవారం సాయంకాలం ఏర్పాటుచేసిన ఉట్లపరుష కార్యక్రమంలో అదే గ్రామానికి చెందిన భాస్కర్ విజయం సాధించాడు.ఆయనకి ఆలయకమిటీ సభ్యులు గ్రామపెద్దలు ఘనంగా సన్మానించారు.అనంతరం బహుమానాన్ని అందించారు. ఈకార్యక్రమంలో భక్తులు గ్రామప్రజలు యువకులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి

- డీఎస్పీ మహేష్



**లేపాక్షి మేజర్ న్యూస్:**- ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని డీఎస్పీ మహేష్ పేర్కొన్నారు. లేపాక్షి మండల పరిధిలో గల చోళసముద్రం టోల్గేట్ వద్ద ద్విచక్ర వాహన దారులతో ఆయన మాట్లాడుతూ హెల్మెట్ లేని వాహనదారులకు హెల్మెట్ ను కొనుక్కున్న తర్వాతనే వాహనంలో ముందుకు పోవాలని సూచించారు.అదేవిధంగా ఆయన రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమాలు పాటిస్తామని వాహన దారులతో ప్రతిజ్ఞ చేయించారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రాణ రక్షణ కు హెల్మెట్ ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ జనార్దన్, ఎస్సై నరేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల భూ సమస్యలపై అధికారుల నిర్లక్ష్యం తగదు

**రొద్దం మండల వ్యాప్తంగా భూ సమస్యలు**
**పోలీస్, రెవెన్యూ, కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న అమాయక ప్రజలు**
**భూ సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలి**
**హైకోర్టు న్యాయవాది హెచ్ శివరామకృష్ణ**



**రొద్దం, మేజర్ న్యూస్ :** రెవెన్యూ అధికారులు నిరుపేదల భూ సమస్యలను పరిష్కారం చేయడంలో కాలయాపన చేస్తున్నారని రాజకీయ నాయకుల తలోగ్గి పనిచేయడం సిగ్గుచేటని బహుజన చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది హెచ్ శివరామకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం రొద్దం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చిన గ్రామీణ నిరుపేద బడుగు బలహీన వర్గాల సమస్యలు పరిష్కారం చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రొద్దం మండలంలోని కొగిర, కంచి సముద్రం, నారనాగేపల్లి, గౌరాజుపల్లి, తాడింగిపల్లి, గ్రామాల లో భూ సమస్యలు అధికమవుతున్నాయని తెలిపారు. బతుకు తెరువు కోసం పట్టణాలకు వలస వెళ్లిన అమాయక ప్రజలను గుర్తించి వారి భూముల రికార్డులను తారుమారు చేసి దౌర్జన్యాలకు దిగుతూ ప్రశాంతమైన గ్రామాలలో సమస్యలు సృష్టిస్తున్నారన్నారు. రాజకీయ నాయకుల ప్రోద్భలంతో బడుగు బలహీన వర్గాలకు చెందిన భూ సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. గతంలో ప్రభుత్వాలు బీసీ, ఎస్సీ,ఎస్టి, మైనార్టీల, జీవనోపాధి కోసం భూములను కేటాయిస్తే చిన్నచిన్న నాయకులు ఆ భూములను అన్యాకృతం చేస్తున్నారని ఆరోపించారు. అమాయక ప్రజలు భూ సమస్యలపై పోలీస్, రెవిన్యూ కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కారాల వేదికలో ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఉన్నతాధికారులు, ఆదేశించిన రొద్దం మండల రెవెన్యూ అధికారులు పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని ఉన్నతాధికారులు దృష్టి సారించి భూ సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని న్యాయవాది హెచ్ శివరామకృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన చైతన్య వేదిక సభ్యులు బాబు, ప్రసాద్, రామకృష్ణ, పోతన్న, ప్రవీణ్, నరేష్,శేఖర్, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ఆడ శిశువును ప్లాస్టిక్ సంచిలో ఉంచి పారేశారు



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండల పరిధిలోని నేమకల్లు గ్రామం సమీపంలో మంగళవారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు అప్పుడే పుట్టినటువంటి ఆడ పాపను ఒక ప్లాస్టిక్ సంచిలో తీసుకొని వచ్చి పీర్ల చావడి సమీపంలో ఎవరు లేని సమయంలో పార వేసినట్లు బొమ్మనహాల్ ఎస్సై నబి రసూల్ తెలిపారు. చిన్నపాప కేకలు గమనించినటువంటి గ్రామస్తులు బొమ్మనహాల్ గవర్నమెంట్ ఆసుపత్రికి తీసుకుని వచ్చే అడ్మిట్ చేసినారు. విషయం తెలిసి వెంటనే పోలీసులు గవర్నమెంట్ హాస్పిటల్ కి వెళ్లి విచారించగా డ్యూటీ డాక్టర్లు పసిబిడ్డ ఆడ పాపకు ట్రీట్మెంట్ ఇవ్వడం జరిగింది. కొద్దిగా ఆయాసం మాదిరిగా ఉనందున సదరు విషయాన్ని సిడిపిఓ, ఐసీడీఎస్ సూపర్వైజర్లకు తెలియపరచి అనంతపురం జి జి హెచ్ హాస్పిటల్ లోని ఎన్ ఎం సి వార్డ్ కి షిఫ్ట్ చెయ్యడం కోసం అంబులెన్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే ఈ విషయం పై ప్రజలు సహకరించి ఈ విషయంపై సమాచారం వింటే పోలీసులకు బొమ్మనహాల్ ఎస్సై 9346010584, రాయదుర్గం రూరల్ సీఐ 9440796825 నంబర్లకు తెలిపి సహకరించాలని వారు కోరారు.

# అభిమానుల ఆశీస్సుల మధ్య ఎస్ఆర్సి ఎండి యశ్వంత్ పుట్టినరోజు వేడుకలు




**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:** –కళ్యాణదుర్గం రాజకీయ వేదికపై యువనాయకత్వానికి కొత్త ఊపిరి నింపుతున్న ఎస్ఆర్సి ఎండి యశ్వంత్ జన్మదిన వేడుకలు, ఉత్సాహభరిత వాతావరణం లో ఘనంగా నిర్వహించబడ్డాయి. కళ్యాణదుర్గం శాసనసభ్యులు సురేంద్రబాబు కుమారుడైన యశ్వంత్ కు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఉదయం నుంచి పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున చేరుకుని ప్రజావేదికలో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు కార్యకర్తలు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి యువ నాయకుడికి జన్మదిన సామాజిక సేవ దినోత్సవం గా మలిచారు. యువత సమస్యలపై స్పందించే నాయకుడిగా, అభివృద్ధి కార్యక్రమాల్లో చెరుకైన పాత్ర పోషిస్తున్న యశ్వంత్ కు ప్రజల ఆశీస్సులు లభించాయి. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొని పెద్ద సంఖ్యలో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# తిమ్మాపురం రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తోంది

**మండల వ్యవసాయ అధికారి జి శుభకర్**

**కూడేరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామపంచాయతీ రైతు సేవా కేంద్రం యందు మంగళవారం మండల వ్యవసాయ అధికారి శుభకర్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని రైతులతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన రైతులతో సమావేశ మై మాట్లాడుతూ రబి పంటల సాగులో తీసుకోవలసిన మెలకువలు గురించి రైతులకు అవగాహన కల్పించారు. అలాగే రైతులు తప్పనిసరిగా ఫార్మర్రిజిస్ట్రేషన్, చేయించుకోవాలని తద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు రాయితీలు సకాలంలో పొందే అవకాశం ఒటుందనిరైతులకుసూచించారు. పీఎం కిసాన్ పథకం ద్వారా రైతులుకు అందుతున్న ఆర్థిక సహాయం అర్హతలు నమోదు విధానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు..



# ఆర్టీసీని ప్రైవేట్ సంస్థకు అప్పగించరాదు

**- ఏపీపీటీడీ ఎన్ఎంయుఏ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర కమిటీ మేరకు ఆర్టీసీ సంస్థ యాజమాన్యం 12డిపోలలో ఎలక్ట్రిక ల్ బస్సులను ప్రైవేటు సంస్థ పిశాకిల్ సంస్థ ద్వారా ఏర్పాటు చేయడానికి నిరసిస్తూ ఏపీపీటీడీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నాయకులు నిరసిస్తూ గేట్ మీట్ ద్వారా ఎర్రబడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం డిపో జోనల్ నాయకులు ఏ ఎస్ రావు రీజినల్ నాయకులు మోహన్, శంకరయ్య మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల స్థానంలో ప్రైవేట్ బస్సులను పినాకిని సంస్థ ద్వారా నిర్వహించేది యాజమాన్య మానుకోవాలని తెలిపారు. ఆర్టీసీలను సర్వనాశనం చేసే జిసిసి మోడల్ ను రద్దు చేయాలని, విద్యుత్ బస్సుల పేరుతో ఆర్టీసీ డిపోల మూసివేతను ఆపాలని, జిసిసి మోడల్ రద్దుచేసి విద్యుత్ బస్సులు నేరుగా ఆర్టీసీకే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిపో నాయకులు హరి, ఖాన్, శీన, వీర నాయక్, ప్రసాద్, శ్రీరాములు, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రజకులకు ధోబి ఘాట్ అప్పగించాలి



**రాప్తాడు మేజర్ న్యూస్ :** రాప్తాడు మండలం ఎర్రగుంటలో రజకులకు కేటాయించిన ధోబి ఘాట్ స్థలం స్థానిక రజకులకు రెవిన్యూ అధికారులు అప్పగించాలని రజక కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పరమేశ్వర్ పిలుపు నిచ్చారు. మంగళవారం రాప్తాడులో సంఘం సభ్యులు మాట్లాడుతూ ఎర్రగుంటలో ధోబి ఘాటు స్థలం గ్రామంలోని కేశవరెడ్డి అనే వ్యక్తి ఆక్రమించి రెవిన్యూ రికార్డుల్లో నమోదు చేయించు కున్నారన్నారు. రజకులు నిరసన తెలియజేయడంతో రెవెన్యూ అధికారులు రెవెన్యూ రికార్డుల్లో తొలగించారన్నారు. ఆర్ డి ఓ కోర్టులో రజకుల ఆ భూమి చెందేలా తీర్పునిచ్చారన్నారు. ఎమ్మెల్యే పరిటాల సునీత, ఇంచార్జ్ ధర్మవరపు మురళి రజకులకు సాయం అందించి భూమి అప్పగించేలా కృషి చేశారన్నారు. మరిన్ని ప్రభుత్వ పతకాలు అందించి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు వెంకటరాముడు,పకీరప్ప, నారాయణస్వామి, శివయ్య, పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై దాడి



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** అనంతపురము జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కళ్యాణ దుర్గం డి.ఎస్.పి, సీఐ ఉత్తర్వుపై మంగళవారం దిన సమాచార మేరకు దాడులు నిర్వహించారు. బొమ్మనహాల్ ఎస్సై నబి రసూల్, సిబ్బంది లింగా ధహల్ గ్రామ శివారులో కంపచెట్ల పేకాట ఆడుతున్న 11మందిని వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.10250లు నగదును, 05 ద్విచక్ర వాహనాలు, 10 సెల్ ఫోన్ లు, 52 పేక ముక్కలు స్వాధీన పరచుకొని వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

# మట్కా రాయుడు అరెస్ట్



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండలం ఉద్యహాల్ గ్రామానికి చెందిన వీరభద్ర అనే వ్యక్తి మట్కా రాస్తుండగా దాడులు నిర్వహించి అరెస్ట్ చేశామని ఎస్సై నబి రసూల్ తెలిపారు. ఆయన వద్ద నుంచి పదివేల రెండు వందలు స్వాధీనం చేసుకున్నామన్నారు.

# పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ధ్యేయం

**తాడిమర్రి మేజర్ న్యూస్ :** మండల పరిసర ప్రాంతంలోని జేవిఎం అర్డిటి లో 2025--26 విద్యా సంవత్సరానికి సంబంధించిన వార్షికోత్సవ కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జే వి రాముడు , నరసింహప్ప, హేమంత్ కుమార్ తీ, పాఠశాల సెక్రటరీ రాజమోహన్ సార్ హాజరయ్యారు.కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ నరసింహప్ప మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మధ్యతరగతి మరియు పేద విద్యార్థులకు తక్కువ ఫీజులతో, విలువలతో కూడిన నాణ్యమైన విద్య అందించాలనే సదుద్దేశంతో ఈ విద్యాసంస్థ స్థాపించబడిందని తెలిపారు. అనంతరం జె.వి. రాముడు మాట్లాడుతూ "నహి జ్ఞానేన సదృశం పవిత్రమిహ విద్యతే" అనే గీత వాక్యాన్ని ఉటంకిస్తూ జ్ఞానంతో సమానమైనది ప్రపంచంలో మరొకటి లేదని పేర్కొన్నారు. దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని, ప్రతి వ్యక్తి తన భవిష్యత్తును తానే నిర్మించుకోవాలన్నారు. "కరాగ్రే వసతే లక్ష్మీ, కరమధ్యే సరస్వతి, కరమూలే సితా గౌరీ" అనే శ్లోకం ద్వారా శ్రమ, జ్ఞానం, ధైర్యం మన జీవిత విజయానికి మూలమని వివరించారు.ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఇంత మంచి సదుపాయాలతో పాఠశాల ఏర్పాటు చేయడం గొప్ప విషయమని జె.వి. రాముడిని అభినందించారు. ఒక విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలంటే నిరంతర శ్రమ, స్పష్టమైన లక్ష్యం, అంకితభావం అవసరమని సూచించారు. తన విద్యార్థి దశలోని పరిస్థితులను నేటి పరిస్థితులతో తులనాత్మకంగా వివరించి, అన్ని దానాలలో విద్యాదానం గొప్పదని అన్నారు.ఈ సందర్భంగా హెచ్ఎం హరి పాఠశాల వార్షిక నివేదికను చదివి వినిపించారు. అడ్మినిస్ట్రేటర్ జోసెఫ్ సార్ పాఠశాల ప్రత్యేకతలు, విద్య ప్రాముఖ్యతను వివరించారు.2024--25 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులు భవ్య, భవిత, సుకన్య, మహిమ స్వరూప మరియు విద్యార్థి టి. చరణ్ తేజలను సత్కరించారు. అలాగే 2025--26 ప్రస్తుత విద్యా సంవత్సరంలో విద్యా, క్రీడా రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న తనూజ (10వ తరగతి), సాయి పూజిత (9వ తరగతి), ఇమ్రాన్ (9వ తరగతి), వెంకట్ సాయి (9వ తరగతి)లకు అతిథుల చేత ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.ఆ తరువాత విద్యార్థులు అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. చివరగా జాతీయ గీతాలాపనతో వార్షికోత్సవ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.






## హీరేహాళ్ మండల తెదేపా పరిశీలకులుగా ఆవుల కృష్ణయ్య ఎంపిక

### పార్టీ కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు, మండలంలోని చెర్లోపల్లి గ్రామంలోనే, మంగళవారం పార్టీ మండల అధ్యక్షుడు కాదలూరు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో 20, 21 బూతుల పరిశీలించిన నూతన మండల పరిశీలకులు ఆవుల కృష్ణయ్య... అనంతరం నాయకులు మాట్లాడుతూ గ్రామస్థాయి నాయకులకు, మెజార్టీ ఇచ్చిన, పార్టీ, దృష్టికి వెళ్లినందుకు స్థానిక ఎన్నికలలో ఆదర్శంగా తీసుకోవడం జరిగిందని ఆవుల కృష్ణయ్య పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి సభ్యుడు మొండి మల్లికార్జున, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ దొడగట్ట రామాంజనేయులు, మాజీ మండల కన్వీనర్ అంగడి రాజశేఖర్, సొసైటీ చైర్మన్ సోమలాపురం శంకర్, మాజీ ఎంపిటిసి భీమ్లింగా, మల్లికార్జున గౌడ్ , బసవరాజు తదితరులు పాల్గొన్నారు...

## కౌలు రైతులను విస్మరించిన కూటమి సర్కార్

### -సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం. నాగార్జున

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే బడ్జెట్ను ప్రవేశపెట్టిన విషయం విధితమే... రాష్ట్ర బడ్జెట్లో భాగంగా కౌలు రైతులను పూర్తిగా విస్మరించిందని రాయదుర్గం తాలూకా సిపిఐ కార్యదర్శి ఎం నాగార్జున మండిపడ్డారు... మంగళవారం తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ సురేష్ కుమార్ కు వినతిపత్రం అందజేస్తూ నిధుల కొరత,కౌలు రైతులు విస్మరణ, నిధులు నామమాత్రపు కేటాయింపులపై నాగార్జున అసంతృప్తి వ్యక్తం చేశారు... ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు తిప్పేస్వామి, హనుమంతు తదితరులు పాల్గొన్నారు..



# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** బిజెపి రాష్ట్ర, జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం బిల్లు కుల్లాయప్ప ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీగా వెళ్లి రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్ దేవేంద్ర, రామకృష్ణ, యువ మోర్చా స్టేట్ సెక్రెటరీ ఉదయ్ కుమార్, స్టేట్ స్పోకెన్ పర్సన్ రవితేజ రెడ్డిలు మాట్లాడుతూ భారతదేశం గర్వపడే విధంగా ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో గ్లోబల్ ఏఐ సమ్మిట్ భారతదేశం నిర్వహిస్తుంటే అటువంటి గొప్ప కార్యక్రమాన్ని ప్రపంచవ్యాప్తంగా భారత దేశంలో పరువు తీసే విధంగా ఎంపీ రాహుల్ గాంధీ గూండాలు, చిల్లర వేషాలు వేయడం జరిగిందన్నారు. దీనిని భారతీయ జనతా యువమోర్చా తీవ్రంగా ఖండిస్తోంది భవిష్యత్తులో ప్రజలతో కలిసి దేశ అభివృద్ధికి కృషి చేయాలని లేని పక్షాన ప్రజలు మిమ్మల్ని బహిష్కరిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు హనుమంతప్ప, రామాంజనేయులు, రవి, వంశీ కృష్ణ, కృష్ణ, సోము శేఖర్ యాదవ్, కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ కేశవయ్య, టిడిపి మండల అధ్యక్షులు శ్రీరామ్ యాదవ్, మహిళ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అనురాధ, బీజేవైఎం జిల్లా కార్యదర్శి కాచర్ల హరీష్, బాల గోపాల్, నరేష్ బాబు, జయ కృష్ణ, రమేష్, వినీష్, వీరాంజి, సుభద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.




## రెండో రోజుకు చేరిన అంగన్వాడీల రిలే నిరాహార దీక్షలు

**కదిరి లు, మేజర్ న్యూస్ :** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారంతో రెండో రోజుకు చేరాయి. ఐసిడిఎస్ కు నిధులు పెంచాలి, పెరిగిన ధరలకు అనుగుణంగా అంగన్వాడీలకు 26 వేలు వేతనం ఇవ్వాలని, అర్హత ఉన్నా ఆయాలకు టీచర్లుగా ప్రమోషన్ ఇవ్వాలని, గ్రాట్యూటీ అమలు చేయాలని, మిగిలిన మినీ సెంటర్లను అప్గ్రేడ్ చేయాలని, అంగన్వాడీల పైయాప్ ల భారం తొలగించాలి, కదిరి ప్రాజెక్టు లో పెండింగ్లో ఉన్న 18 నెలల కూరగాయల బిల్లులు ఇవ్వాలని, ఆగిపోయిన ప్రభుత్వ అంగన్వాడి సెంటర్లకు నిధులు కేటాయించి నిర్మాణాలు పూర్తి చేయాలని డిమాండ్ల తో అంగన్వాడీ వర్క ర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ దీక్షలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బాబ్జాన్, జగన్, రైతు సంఘం నాయకులు సుధాకర్ రెడ్డి, కృష్ణ నాయక్ అంగన్వాడీ యూనియన్ నాయకురాళ్లు సుజాత, ప్రమీల, రాణి, సుశీల, రాధా, సువర్ణ, భారతి , రామ లక్ష్మి, రేణుక, హెల్ప ర్లు లక్ష్మీదేవి, శ్యామల, కాంతమ్మ, ఖాదర్ భీ, భూదేవి తదితరులు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకుంటే 'చలో విజయవాడ'

**చెన్నేకొత్తపల్లి:(మేజర్ న్యూస్):** స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీస్ వద్ద అంగన్‌వాడీ హెల్పర్లు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ప్రాజెక్టు నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వం అంగన్‌వాడీల పట్ల నిర్లక్ష్య వైఖరిని వీడాలని డిమాండ్ చేశారు. వేతనాలు: కనీస వేతనం రూ. 26,000 చెల్లించాలి మరియు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. సౌకర్యాలు: గ్రాట్యుటీ, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలి. పదోన్నతులు: అర్హత కలిగిన హెల్పర్లను వర్కర్లుగా గుర్తించి, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలి. భద్రత: వేసవి సెలవులు అమలు చేయాలి. విధి నిర్వహణలో మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశం కల్పించాలి. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ నాయకులు రమణమ్మ, సరస్వతి, రామేశ్వరి, అంబుజాక్షి తో పాటు హెల్పర్లు రాజేశ్వరి, భారతి, పద్మావతి, లక్ష్మీనరసమ్మ, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఇంట గెలవనోడు.. రచ్చెప్పుడు గెలిచేది..?

## టిడిపిజిల్లా ఉపాధ్యక్షుడు– బండి ఆదినారాయణ

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** ఇంట గెలవనోడు... రచ్చ ఎప్పుడు గెలిచేది... ఇప్పుడు నువ్వు ఉంటున్న నీ పార్టీ కాని పార్టీ కి సంబంధించిన మాజీ శాసన సభ్యురాలితో కానీ, నీ పార్టీ తరపున పోటీ చేసి ఓడిపోయిన కాదు కాదు నువ్వు ఓడించిన అభ్యర్థి తో కానీ కలిసి ఒక్కనాడైనా, ఎక్కడైనా ఒక్క సమావేశం నిర్వహించావా?2024 లో నిన్ను ఎమ్మెల్యే అభ్యర్థి గా బరిలో నిలబెట్టిన కాంగ్రెస్ పార్టీ తరపున నువ్వు శింగనమల నియోజకవర్గం లో ప్రజా క్షేత్రం లో పోటీ కి దిగితే నీకు దక్కిన ప్రజాదరణ ఎంత??.ఇప్పుడు నువ్వు ఉంటున్న నీ పార్టీ కాని పార్టీ, అంటే నీకు అర్థం అయ్యేలా చెప్పాలంటే నువ్వు ఇంత వరకు ఓటు వెయ్యని పార్టీ, ఆ పార్టీ లో ఉంటున్న నాయకత్వం లో నీకు దక్కుతున్న ఆదరణ,నీకు అటు ప్రజల్లోనూ ఇటు మీ పార్టీ నాయకులలోనూ, ఆదరణ దక్కక పోయేసరికి, నువ్వు రాజకీయ నిరుద్యోగి గా ఎక్కడ మిగిలిపోతానో అని భయం తో రాజ్యాంగ వ్యవస్థ నే తప్పు పట్టడం ఎంతవరకు సమంజసం.



2024 ఎన్నికలకు ముందు నువ్వు వైసీపీ పార్టీ విధి విధానాలను ఎండగడుతూ ప్రజల్లోకి వెళ్లిన మాట వాస్తవం కాదా? ఇప్పుడు ఆ పార్టీ తీర్థం పుచ్చు కోగానే నువ్వు అంత పునీతుడవు ఎలా అయ్యావ్ సామీ...కర్ణాటక ఎన్నికల సమయంలో నీకు జన్మనిచ్చిన కాంగ్రెస్ పార్టీ కి ద్రోహం చేసి అభ్యర్థుల దగ్గర కోట్లు కూడబెట్టిన నీకు 2029లో టికెట్ రాదని నీ పార్టీ కాని పార్టీ సభ్యులే బాహటంగా చర్చించుకుంటున్న మాట వాస్తవం కాదా? ఇటీవల కాలం లో జగన్ మోహన్ రెడ్డి తో పాటు నియోజకవర్గం మాజీ సమన్వయ కర్త విమాన ప్రయాణం చేసినప్పటి నుండి నీకు భయం పట్టుకొని రాష్ట్రం లో మాజీ మంత్రులందరి దగ్గరికి పాత పరిచయం పేరు తో వెళ్తున్న మాట వాస్తవం కాదా?ఈ మొత్తం అంశాలన్నీ పక్కన పెడితే గత కొన్ని సంవత్సరాలనుండి శింగనమల నియోజకవర్గం ప్రజలు నిన్ను “రాజకీయ నిరుద్యోగిఅని వర్ణిస్తూ టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు బండి ఆదినారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# చలో విజయవాడను విజయవంతం చేద్దాం...

## జీవో నెంబర్ 77 ను వెంటనే రద్దు చేయాలి – పీడీఎస్ యు జిల్లా అధ్యక్షుడు బాబావలి

**లేపాక్షి మేజర్ న్యూస్ :** విజయవాడలో జరిగే ధర్నా కార్యక్రమాన్ని పిడి ఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విజయవంతం చేద్దామని జిల్లా పిడి ఎస్ యు విద్యార్థి సంఘం అధ్యక్షుడు బాబావలి పేర్కొన్నారు, ఈ సందర్భంగా బాబావలి మాట్లాడుతూ విద్యార్థుకు చెల్లించాల్సిన 6400 కోట్ల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఈనెల 27వ తేదీన చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు, జీవో నెంబర్ 77ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు, రాష్ట్రంలో యూనివర్సిటీలో




ఖాళీగా ఉన్న 4200 పోస్టులను భర్తీ చేయాలని కోరారు, పెరిగిన ధరలకు అనుగుణంగా వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు మెస్, కాస్మెటిక్స్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు, కేంద్ర, రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి కనీసం 10 నుండి 30% వరకు నిధులు కేటాయించాలని కోరారు, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడంతో ఫీజు బకాయలు కళాశాలల నిర్వాహకులు, విద్యార్థులను ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు, సర్టిఫికెట్లు ఇవ్వడంలో అడ్డంకులు సృష్టిస్తున్నారని తెలిపారు , ఇందుమూలంగా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విద్యారంగం సమస్యల పరిష్కారం కోసం 27న చలో విజయవాడ ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో పిడి ఎస్ యు లేపాక్షి మండల కార్యదర్శి నందీష్, విద్యార్థి సంఘం నాయకులు రాజేష్, గంగరాజు, మనోజ్, అరవింద్, ధనుష్, దేవానంద్, దర్శన్, దినేష్ కార్తీక్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భూముల పరిరక్షణపై యాక్షన్ కోరిన ఎమ్మార్పీఎస్ నేత

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లాలో ఎస్సీ, ఎస్టీ భూముల పరిరక్షణ అంశంపై ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లాయప్ప, ఆంధ్రప్రదేశ్ ఎస్టి చైర్మన్ వెంకటప్పను మర్యాదపూర్వకంగా కలిసి భూముల రక్షణ పై కీలక విజ్ఞప్తులను సమర్పించారు. రాష్ట్రంలోని పల్లి జిల్లాలో ఎస్సీ ఎస్టీ వర్గాలకు కేటాయించిన అసైన్డ్, పట్టా భూములను అక్రమంగా ఆక్రమింపబడుతున్నాయని, అధికారుల నిర్లక్ష్యం వల్ల అసలు లబ్ధిదారులు నష్టపోతున్నారని కుళ్లాయప్ప ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక సర్వే నిర్వహించి భూములను తిరిగి లబ్ధిదారులకు అప్పగించాలంటూ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్టీ చైర్మన్ వెంకటప్ప సమస్యను సంబంధిత అధికారులతో సమీక్షించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. భూముల పరిరక్షణ విషయంలో రాజీ ఉండదని స్పష్టం చేసినట్లు కుల్లయప్ప తెలియజేశారు.



# పోలీసు కాలనీ ప్రజలకు ఉపశమనం

## – పార్కు సమస్యలపై హరీష్ బాబు ప్రత్యక్ష పరిశీలన

**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని పోలీసు కాలనీలో ఉన్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ మునిసిపల్ పబ్లిక్ పార్క్ అభివృద్ధి, శుభ్రత మరియు ప్రాథమిక సదుపాయాల మెరుగుదలపై మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్యాలయానికి కాలనీ ప్రజలు పిర్యాదులు చేశారు. ప్రజా సమస్యలపై స్పందనలో భాగంగా, ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలనే లక్ష్యంతో మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు మంగళవారం పార్కును సందర్శించి సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పార్కులో పేరుకుపోయిన చెత్త, పాడైపోయిన విద్యుత్ దీపాలు, చిన్నారుల ఆట పరికరాల కొరత, వాకింగ్ ట్రాక్ సరిగా లేకపోవడం వంటి సమస్యలను గుర్తించారు. అలాగే పార్కులో శివాజీ మహరాజ్ విగ్రహం ఏర్పాటు, చిన్నపిల్లల కోసం రంగులరాట్నం, ఫైబర్ ఉయ్యాలలు వంటి వినోద సదుపాయాలు ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని ప్రజలు వినిపించినట్లు తెలిపారు. పార్కు పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను తక్షణమే తొలగించేందుకు హరీష్ బాబు మున్సిపల్ కమిషనర్ మరియు సానిటరీ ఇన్‌స్పెక్టర్‌తో మాట్లాడి వెంటనే శుభ్రత చర్యలు చేపట్టాలని సూచించారు. పార్కులో పాడైపోయిన లైట్ల స్థానంలో కొత్త లైట్లు ఏర్పాటు చేయించేందుకు విద్యుత్ శాఖ అధికారులతో కూడా చర్చించారు. అదేవిధంగా పోలీసు కాలనికి వెళ్లే ప్రధాన రహదారిలో మున్సిపాలిటీ ఇచ్చిన రెండు నీటి కనెక్షన్ల వద్ద వాటర్ చాంబర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని గుర్తించి సంబంధిత అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. మిగిలిన అభివృద్ధి పనులు, పార్కు సదుపాయాల విస్తరణ మరియు ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటుపై రాష్ట్ర వైద్య మరియు ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం కల్పిస్తామని హరీష్ బాబు తెలిపారు. ధర్మవరం నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ నిరంతరం పనిచేస్తున్నారు, ప్రజల నుంచి వచ్చిన ప్రతి అభ్యర్థనను పరిగణించి చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. పార్కు అభివృద్ధి, శుభ్రత, పిల్లల వినోద సదుపాయాల ఏర్పాటు, వాకింగ్ ట్రాక్ అభివృద్ధి మరియు ప్రాథమిక మౌలిక వసతుల మెరుగుదలపై త్వరలోనే స్పష్టమైన చర్యలు ప్రారంభమవుతాయని హరీష్ బాబు హామీ ఇచ్చారు.



# పార్టీ... రైతాంగ అభివృద్ధికి కిసాన్ మోర్చా గ్రామ కమిటీలు

## సోమల ప్రకాష్



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** రైతాంగ అభివృద్ధి, భవిష్యత్ ప్రణాళికలు రూపకల్పన, గ్రామ స్థాయిలో పార్టీ పటిష్టతకు పార్టీ ఆదేశాల మేరకు కిసాన్ మోర్చా గ్రామ కమిటీలు ఏర్పాటు చేపట్టినట్లు సత్యసాయి జిల్లా బిజెపి కిషన్ మోర్చా అధ్యక్షులు సోమల ప్రకాష్ తెలిపారు. కేంద్రంలోని కూటమి ప్రభుత్వం వ్యవసాయరంగ అభివృద్ధి, ఆధునిక సాంకేతిక పరికరాల వినియోగం, యాంత్రి కరణ, రైతుల సంక్షేమానికి పలు పథకాలు అమలు చేస్తోందని వాటిని, సకాలంలో అర్హులైన రైతులకు అందించడానికి, రైతాంగ అవసరాలు తీర్చేలా భవిష్యత్ ప్రణాళికలు రూపొందించడానికి, కిసాన్ మోర్చా గ్రామ కమిటీలు ఏర్పాటు చేపట్టడం జరిగిందని, ఆసక్తి కలిగిన వారిని ఈ కమిటీలలో ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే రానున్న స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ జెండా ఎగరవేయడానికి అందరూ ఐక్యంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని ముక్తాపురం పంచాయతీ నూతన కిసాన్ మోర్చా గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జయచంద్రరెడ్డి, వెంకటేష్, జిల్లా కార్యదర్శి అశోక్, గ్రామ కమిటీ నూతన అధ్యక్షులు లక్ష్మీపతి నాయుడు, ప్రకాష్ నాయుడు, పలువురు రైతులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన నాయకులు

**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండలంలోని నాయనవారిపల్లి కి చెందిన మల్లేశ్వర నాయుడు సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు.



మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గొడ్డు వెలగల ప్రసాద్, నాయకులు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రైతు కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరసారెడ్డి, మాజీ సర్పంచ్ కాకర్ల రవీంద్రారెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి,జీనులకుంట బావ తదితరులున్నారు.

# రేపు ఏపీటీఎఫ్ ధర్నాను విజయవంతం చేయండి

**ధర్మవరంరూరల్ మేజర్ న్యూస్:** ఉపాధ్యాయ, విద్యా పరంగా నెలకొంటున్న సమస్యల పరిష్కారం కొరకు 26న ఏపీపీఎఫ్ చేపట్టిన ధర్నాను విజయవంతం చేయాలని రాష్ట్ర ఆడిట్ కన్వీనర్ బీకే ముత్యాలప్ప కోరారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు గురువారం సాయంత్రం 3.30 గంటలకు ధర్మవరం తహసీల్దార్ కార్యాలయందగ్గర ధర్నా మరియు వినతిపత్రం సమర్పించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ధర్నాకు ధర్మవరం జోన్ (ధర్మవరం రూరల్, ధర్మవరం అర్బన్, జఖ పల్లి, కనగానపల్లి, రామగిరి, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాలు) నుండి అధిక సంఖ్యలో ఏపీటీఎఫ్ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్ష్యులు బలరాముడు, రవీంద్ర రెడ్డి, జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిలర్ వాసుకుమార్,ఈశ్వరయ్య, శివానంద, బయన్న,శంకర నారాయణ, హేమంత్ కుమార్,రామాంజనేయులు,గోపి, అంజినాయక్, దుర్గ ప్రసాద్ రామక్రిష్ణ, చంద్ర, గోపాల్, శేషు, రాఘవేంద్ర, హరి తదితరులు కోరారు. ప్రధానంగా పిఆర్సి కమిషన్ వెంటనే నియమించాలని ఐ ఆర్ 30% గా ప్రకటించి పెండింగ్ డి ఎ లు విడుదల చేయాలనీ వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా టెట్ ను రద్దు చేసి సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలనీ వారు పేర్కొన్నారు.

# రాజకీయ ప్రయోజనం కోసం విమర్శలు చేయకండి

## కన్వీనర్ అభిలాష్



**లేపాక్షి మేజర్ న్యూస్:** రాజకీయ ప్రయోజనం కోసం టిడిపి పై విమర్శలు చేస్తున్నారని టిడిపి మండల కన్వీనర్ అభిలాష్ వైసిపి పై విరుచుక పడ్డారు. మండల కేంద్రమైన లేపాక్షి లోని తన కార్యాలయంలో కన్వీనర్ మాట్లాడుతూ నోటికి వచ్చిన అబద్ధాలు చెప్పడం లో, అనైతిక ప్రచారాలు నడపడం లో జగన్ ఉ కో సిద్ధహస్తులు అని తెలిపారు. పురుగు రాష్ట్రాలను రెచ్చగొట్టి రాజకీయ ప్రయోజనం కోసం విమర్శలు చేస్తున్నారన్నారు.రాయలసీమకు అన్యాయం అంటూ ఓ చొక్కా చింపుకుంటున్నారు. తప్పుడు వ్యాకలతో వరద జలాలపై వివాదం సృష్టించేందుకు వైసిపి నాయకులు విషం చిమ్ముతున్నారు. ఇలాంటి వైసీపీ నాయకులకు ప్రజలు బుద్ధి చెబుతారని వాపోయారు.

## రబీ పంట ఈ-క్రా బుకింగ్ నమోదు చేసుకోండి

### వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ హక్

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండలంలోని రైతులు రబీ సాగుచేసిన పంటలకు సంబంధించి ఈక్రాప్ నమోదుకు నేడు ఆఖరి రోజు అని మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ హక్ తెలిపారు. ప్రతి ఒక్కరూ పంట నమోదు కార్యక్రమాన్ని తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. ప్రస్తుతం వ్యవసాయ శాఖ చేపడుతున్నటువంటి రబీ ఈ క్రాప్ బుకింగ్ కు చివరి తేదీ బుధవారం అన గా ఫిబ్రవరి 25 అని తెలియజేశారు. ఇంకా పంట నమోదు చేసుకొని రైతులు ఎవరైనా ఉంటే సంబంధిత రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని తెలియజేశారు. అదే విధంగా ఏపీ ఎఫ్ ఆర్ అనగా ఫార్మర్ ఐడి ఇంకాను నల్లమాడ మండలంలో 1063 మంది చేసుకోలేదని వివరించారు. వారి వివరాలను కూడా రైతు సేవా కేంద్రం సిబ్బంది సంబంధిత సచివాలయం, రైతు సేవా కేంద్రాల యందు ఉంచడం ఉంచామని, ఫార్మర్ ఐడి చేసుకొని రైతులు వెంటనే తమ ఆధార్ కార్డు, ఆధార్ కార్డుకు లింక్ గల ఫోన్ ,లేటెస్ట్ వన్ బి తీసుకుని సంబంధిత రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి ఫార్మర్ ఐడి పూర్తి చేసుకోగలరని తెలియజేశారు. ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## కడదరకుంటలో మల్లెల వారి పెద్దమ్మ జాతర..

### ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి హాజరు.

**కూడేరు మేజర్ న్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల పరిధిలోని కడదరకుంట గ్రామంలో వడ్డెర్ల కులస్తులు మల్లెల వారి గోత్రంకు సంబంధించిన వడ్డెర్లు సంఘము వారంతా యు కలిసి ఐదు సంవత్సరములకు ఒక్కసారి కడదరకుంట గ్రామంలో పెద్దమ్మ దేవరను నిర్వహిస్తున్నట్లు వడ్డెర్ల మల్లెల వారి సంఘం నిర్వాహకులు విలేకరులకు తెలియజేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి గుండారపు శ్రీధర్ చౌదరి అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లెల వారి వడ్డెర సంఘం వారు ఆయనను ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కూడేరు మండల కన్వీనర్ చోళ సముద్రం మురళి, చోళ సముద్రం గ్రామ సర్పంచ్ రమాదేవి, ఆమె భర్త మల్లెల వారి వడ్డే రాజు, మల్లెల వారి వడ్డే తిమ్మప్ప, పలు గ్రామాల వడ్డెర్ల కులస్తులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులుపెద్దమ్మ దేవర జాతరలోపాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.



# ఆర్డీటీ పరిరక్షణకు 'పోస్టు కార్డు' ఉద్యమం

**'సేవ్ ఆర్డీటీ' పేరుతో లక్షమందితో ప్రధానికి పోస్టుకార్డులు మార్చి 10న కుందుర్పిలో లాంఛనంగా ప్రారంభం వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఆర్డీటీ సంస్థ పరిరక్షణ కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోస్టుకార్డు ఉద్యమం చేపట్టనున్నట్లు వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య ప్రకటించారు. మార్చి 10వ తేదీన కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని కుందుర్పిలో కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తామని చెప్పారు. మంగళవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాకు ఆర్డీటీ అనేది ఒక వరమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదల అభ్యున్నతి, విద్య, వైద్యం, క్రీడలు, మహాళా సాధికారతలో ఆర్డీటీ సేవలు అందించిందని తెలిపారు. కేంద్రం ఆర్డీటీకి ఎఫ్సీఆర్ఏ రిజిస్ట్రేషన్ రెన్యూవల్ చేయకపోవడంతో గతంలోనే పెద్ద ఎత్తున ఉద్యమాలు జరిగాయని గుర్తు చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే కాకుండా రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఆర్డీటీ సేవలు అందిస్తోందన్నారు. ప్రజా సంఘాలతో పాటు అనేక రాజకీయ పార్టీలు ఆర్డీటీకి అండగా నిలిచాయన్నారు. ప్రతి కార్యక్రమానికి వైఎస్ఆర్సీపీ మద్దతుగా నిలవడమే కాకుండా భాగస్వామ్యం కూడా అయ్యిందని గుర్తు చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం సమన్వయకర్త రంగయ్య నాయకత్వంలో బైక్ ర్యాలీ, పాదయాత్ర చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వాలకు సమాంతరంగా ఆర్డీటీ సేవలు అందించిందని, అలాంటి సంస్థ మనుగడ నేడు ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి వచ్చిందన్నారు. ఓ వైపు ఉద్యమాలు జరుగుతుంటే మరోవైపు అధికార పార్టీ నేతలు మాత్రం ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. కేంద్రంతో మాట్లాడాం అని.. స్వయంగా కళ్యాణదుర్గంలో కనకదాస విగ్రహావిష్కరణకు వచ్చిన నారా లోకేష్ కూడా ఆర్డీటీ విషయంలో హామీ ఇచ్చారన్నారు. గతంలో మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్ కూడా ఆర్డీటీ సమస్యను పరిష్కరిస్తామని చెప్పారని తెలిపారు. కళ్యాణదుర్గం, రాయదుర్గం ఎమ్మెల్యేలు కూడా సీఎం దృష్టికి తీసుకెళ్లాం.. న్యాయం జరుగుతుందని చెబుతూ పత్రికల్లో వార్తలు రాయించుకోవడం మినహా ఒరిగిందేమీ లేదని చురకలంటించారు. ప్రస్తుతం ఆర్డీటీ సేవలు అందించలేక ఆస్తులు అమ్ముకునే పరిస్థితి వచ్చిందని తెలిపారు. ఇక్కడ ఆర్డీటీ లేకపోతే ఆ సంస్థకు వచ్చే నష్టం ఏమీ లేదని, అంతిమంగా ప్రజలు నష్టపోతారని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఆర్డీటీ పరిరక్షణ కోసం వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో 'సేవ్ ఆర్డీటీ' పేరుతో లక్ష మందితో పోస్టు కార్డులను ప్రధాని నరేంద్రమోదీకి పంపనున్నట్లు ప్రకటించారు. ప్రజల భావోద్వేగాలతో ఆడుకోవద్దని సూచించారు. మతాన్ని బూచిగా చూపి ఆర్డీటీని అడ్డుకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.



**మూతపడే స్థితిలో ఆర్డీటీ :** ఆర్డీటీ సంస్థ మూతపడే స్థితిలో ఉందని కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే 2025 ఏప్రిల్ నుంచే ఆర్డీటీ సంస్థకు చెందిన అకౌంట్లు ఫ్రీజ్ అయ్యాయన్నారు. వైఎస్ఆర్సీపీ హయాంలో ఆర్డీటీకి ఎలాంటి ఇబ్బందులు కలగలేదని చెప్పారు. ఆర్డీటీ కోసం తాము పాదయాత్ర చేస్తే విమర్శలు చేశారని, ఆర్డీటీ విషయంలో తాము రాజకీయాలు చేయదలచుకోలేదన్నారు. ఆర్డీటీ అనేది ఒక కులం, మతానికి సంబంధించిదని కాదని.. ఇక్కడి ప్రజలకు సంబంధించినది తెలిపారు. ఇక్కడ త్రిబుల్ ఇంజన్ సర్కార్ ఉందని... మంత్రులు సత్యకుమార్, పయ్యావుల కేశవ్, అహుడా చైర్మన్ ఉన్నా ఎందుకు నచ్చజెప్పలేకపోతున్నారని ప్రశ్నించారు. చివరకు ఆర్డీటీ సంస్థ క్రెడిబులిటీని ప్రభుత్వమే దెబ్బతీస్తోందన్నారు. మార్చి 10వ తేదీన కుందుర్పిలో 'సేవ్ ఆర్డీటీ' పేరుతో నాలుగు భాషల్లో ప్రధాని మోదీకి లక్ష పోస్టుకార్డులు పంపే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. అప్పటిలోగా ప్రభుత్వం ఆర్డీటీకి ఎఫ్సీఆర్ఏ రెన్యూవల్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఆర్డీటీ బ్యాంక్ ఖాతాల్లో ఉన్న నిధులపై ఫ్రీజ్ ఎత్తివేయాల నీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

**– కళ్యాణ దుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య**

## ఆర్అండ్బీ డివిజన్ కార్యాలయాన్ని తరలించవద్దు

### వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గంలో ఉన్న ఆర్అండ్బీ డివిజనల్ కార్యాలయాన్ని శ్రీసత్యసాయి జిల్లాకు తరలించడం తగదని వైఎస్ఆర్సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. మంగళవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్యతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఆర్అండ్బీ డివిజనల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిప్పారు. ఆర్అండ్బీతో పాటు కళ్యాణదుర్గం హెడ్ క్వార్టర్గా డీఎస్పీ, ఆర్డీఓ కార్యాలయాలను అందుబాటులోకి తెచ్చామన్నారు. పీఏబీఆర్ నుంచి ప్రత్యేక పైప్లైన్ ద్వారా కళ్యాణదుర్గం, రాయదుర్గం, మడకశిర నియోజకవర్గాలకు శ్రీరామరెడ్డి తాగునీటి పథకాన్ని తెచ్చి ప్రజల దాహార్తి తీర్చామని గుర్తు చేశారు. అప్పట్లో తాను ఎంపీగా, రఘువీరారెడ్డి మంత్రిగా ఉన్నామన్నారు. కానీ నేడు కళ్యాణదుర్గంలో ఉన్న ఆర్అండ్బీ కార్యాలయాన్ని, సిబ్బందిని హిందూపురం తరలిస్తున్నారన్నారు. వీలైతే అదనంగా తీసుకురావాలని, ఉన్న వాటిని తరలించడం తగదన్నారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంల మంత్రి కేశవ్, రాయదుర్గం, కళ్యాణదుర్గం ఎమ్మెల్యేలు దీనిపై స్పందించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆర్అండ్బీ డివిజనల్ కార్యాలయం కళ్యాణదుర్గం నుంచి తరలిపోకుండా చూడాలని కోరారు.

## బడ్జెట్లో రైతుల సంక్షేమానికి మొండి చేయి: సిపిఐ

**ఎన్.పికుంట, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026--27 ఆర్థిక సంవత్సర బడ్జెట్లో రైతులకు ఎలాంటి ప్రయోజనం లేదని సిపిఐ మండల నాయకులు, రైతు సంఘం ప్రతినిధులు విమర్శించారు. కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా బడ్జెట్ రూపొందించారని వారు ఆరోపించారు.మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ షేక్షావలికి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేద ప్రజలు, రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు నష్టపోతున్న ప్రభుత్వం పట్టించు కోవడం లేదని విమర్శించారు. రైతులకు అందాల్సిన రాయితీలు నిలిపివేశారని, అన్నదాత సుఖీభవ గతేడాది బకాయిలను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయాలని, ఆర్బీఐ నిబం ధనల మేరకు రూ.2 లక్షల వరకు పూచీకత్తులేని రుణాలు మంజూరు చేయాలని కోరారు. పంటల భీమా పథకాన్ని పునరుద్ధరించాలని, ధరల స్థిరీకరణ నిధికి రూ.3,000 కోట్లు, ప్రకృతి విపత్తుల నిధికి రూ.4,000 కోట్లు, వడ్డీరాయితీకి రూ.2,000 కోట్లు, మైనర్ ఇరిగేషన్కు రూ.5,000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇన్పుట్ సబ్సిడీ, పంటల భీమా పరిహారం తక్షణమే చెల్లించాలని, కొత్త కౌలు చట్టం తీసుకురావాలని, ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలని, వ్యవసాయ అనుబంధ రంగాలకు అధిక కేటాయింపులు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సూర్యనారాయణ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి రాజారెడ్డి, మండల కార్యదర్శి రమణ, మాజీ కార్యదర్శి అమీర్ భాష తదితరులు పాల్గొన్నారు.



## పీజీ అడ్మిషన్ల పెంపుకై చర్యలు తీసుకోండి

### వైస్ ఛాన్స్ లర్ ను కోరిన మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం.గేయానంద్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఎంతోమందికి ఉన్నత విద్యను,ఉపాధి అవకాశాలు కల్పించి నిత్యం విద్యార్థులతో కళకళలాడిన శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో నేడు చాలా తక్కువ సంఖ్యలో విద్యార్థులు చేరడం దారుణమని, విద్యార్థులకు అడ్మిషన్స్ పెంచేందుకు తగు చర్యలు తీసుకోవాలని యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ అనితకు జెవివి రాష్ట్ర గౌరవ సలహాదారు,మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం.గేయానంద్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల కాలంగా వర్సిటీలో కేవలం 300 లోపే విద్యార్థులు జాయిన్ అవుతున్నారని అన్నారు.ఈ విద్యా సంవత్సరంలో కూడా రాష్ట్ర ఉన్నత విద్యా విభాగం నిర్వహించిన కౌన్సిలింగ్ లో 33 విభాగాలకు గాను 1103 సీట్లు ఉండగా మొదటి విడత,రెండో విడతలో చేరిన విద్యార్థుల సంఖ్య కేవలం 245 మాత్రమేనని అన్నారు.ఇది ఇలాగే కొనసాగితే యూనివర్సిటీ మనుగడ చాలా కష్టమని అందుకు మీరు ఎలాగైనా అడ్మిషన్ పెంపుకు చర్యలు తీసుకోవాలని ఆమెకు తెలిపారు. విశ్వవిద్యాలయం పరిధిలో 61 ప్రభుత్వ,ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు ఉన్నాయి.అందులో ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థుల సంఖ్య 12వేలమంది ఉన్నారు.ఈనెల 9న విడుదలైన పీజీ నోటిఫికేషన్ గురించి ఆయా కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు తెలియజేస్తూ ప్రచారం నిర్వహించేందుకు కృషి చేయాలని తెలిపారు. అడ్మిషన్స్ పెంపుకు మీ పరిధిలో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించి వర్సిటీని కాపాడేందుకు తమ వంతుగా కృషి చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర అడిట్ కమిటీ కన్వీనర్ సాకే భాస్కర్,జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కె.పి.చిత్తప్ప,కె.వీరరాజు,జిల్లాోశాధికారి.ఎస్.మహమ్మద్ జిలాన్,జిల్లా నాయకులు ఎస్.తిరుపాల్ కె. ప్రసాద్ రెడ్డి,వై.రామకృష్ణ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఇఫ్తార్ విందు..

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో ఇఫ్తార్ కార్యక్రమం

**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని బహుద్దిన్ మసీదులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యూత్ విభాగం నాయకుల నేతృత్వంలో ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం తో పాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనంత చంద్రారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బహుద్దిన్ మసీదులో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ కార్యక్రమంలో భాగంగా మసీదు కమిటీ సభ్యులు ముస్లింలతో కలిసి ఇఫ్తార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారితోపాటు కలిసి ఇఫ్తార్ చేసిన అనంతరం మసీదులో ప్రత్యేక ప్రార్ధనలలో వారు పాల్గొన్నారు. ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసం ప్రత్యేకత మైనదని తెలిపారు. ఈ మాసంలో చేసే పుణ్యఫలం 72 అధికంగా అందుతుందని ఈ మాసంలో ఇలాంటి మహోన్నతమైన కార్యక్రమాన్ని నిర్వహించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యూత్ విభాగం నాయకులు ఆదర్శవంతమైన కార్యక్రమాన్ని చేపట్టడం గర్వకారణమని కొనియాడారు. సేవా కార్యక్రమాలలో యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మరిన్ని కార్యక్రమాలను యువత నేతృత్వంలో నిర్వహించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని వారు స్పష్టం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విందు కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ఉపవాస దీక్షలు ముగించిన వారికి ప్రత్యేకంగా భోజనం వడ్డించి తమ ప్రత్యేకతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ముస్లింలకు ప్రత్యేకంగా రంజాన్ మాసం శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఇసాక్, రహంతుల్లా, అనిల్ కుమార్ గౌడ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మొహమ్మద్ జిలాన్, సయ్యద్ జైను, తౌసిప్, అశోక్, భాష, గైబు తదితరులు పాల్గొన్నారు.



# సీపీఐ పట్టణ కార్యదర్శిగా మధు.



**కుందుర్పి(మేజర్ న్యూస్):** భారతకమ్యూనిస్టు పార్టీ సిపిఐ కుందుర్పి పట్టణ కార్యదర్శిగా మధును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆపార్టీ నాయకులు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని కమ్యూనిటీ హాల్లో సిపిఐ పట్టణసమితి సమావే శం జరిగింది. ఈకార్యక్రమాని కి సీపీఐ జిల్లాప్రధానకార్యదర్శి నారాయణస్వామి,సహాయ కార్యదర్శి మల్లికార్జునలు హాజరయ్యారు. వారి సమక్షంలో పట్టణ కార్యదర్శిగా మధును ఎన్నుకున్నారు. మధు తండ్రి స్వర్గీయ నరసన్న కమ్యూనిస్టుపార్టీకి అనేక సేవలు అందించారని, తల్లి పద్మావతి ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య విభాగంలో నాయకురాలుగా పనిచేయగా తను పట్టణ కార్యదర్శిగా ఎన్నికకావటం సంతోషంగా ఉందని ప్రభుత్వం అవలంబి స్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తూ స్థానికనాయకులు, కార్యకర్తలు అందరితో కలిసి పార్టీఅభివృద్ధికి కృషి చేస్తానాని నూతన కార్యదర్శి మధు తెలిపారు.

# 30 నెలల డీఆర్ బకాయిలు తక్షణమే చెల్లించాలి

## కళ్యాణదుర్గం సహాయ ఖజానాధికారికి,విశ్రాంత ఉద్యోగ సంఘం వినతి



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:** నియోజకవర్గంలోని విశ్రాంత ఉద్యోగులు కుటుంబ పెన్షనర్ల సమస్యలపై మంగళవారం విశ్రాంత ఉద్యోగ సంఘ సభ్యులు గళమెత్తారు. స్థానిక సహాయ ఖజానా కార్యాలయంలో సహాయ ఖజానాధికారి సరస్వతి కి, ఎస్ స్టి ఒ శ్రీనివాసులు కి సంఘ సభ్యులు వినతి పత్రాన్ని అందజేశారు. నిలిచిపోయిన కరువు భృతి 2018 జూలై నుండి 2020 డిసెంబర్ వరకు పెండింగ్‌లో ఉన్న 30 నెలల కరువు భృతి బకాయిలు చాలా మంది కుటుంబ పెన్షనర్లకు మరణించిన పెన్షనర్ల వారసులకు ఇంకా జమ కాలేదని సంఘ సభ్యులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం ఈ ఆర్థిక ప్రయోజనాన్ని జారీ చేసినప్పటికీ, సాంకేతిక కారణాల వల్లనో లేదా ఇతర జాప్యం వల్లనో క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు అందకపోవడంపై వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ.. "ప్రభుత్వం కల్పించిన ఆర్థిక ప్రయోజనం చిట్టచివరి పెన్షనర్‌కు కూడా అందేలా చూడటం అధికారుల బాధ్యత. కొంతమందికి లబ్ధి చేకూరి, మరికొందరికి అందకపోవడంతో వృద్ధాప్యంలో ఉన్న పెన్షనర్లు తీవ్ర నిరాశ నిస్పృహలకు లోనవుతున్నారు. వెంటనే పెండింగ్ బకాయిలను పరిశీలించి, అందరికీ న్యాయం చేయాలి" అని డిమాండ్ చేశారు.

# పొగాకుకు యువత దూరంగా ఉండాలి

## జిల్లా సోషల్ వర్కర్ శ్రీరాములు పిలుపు.

## ఏ నిబంధనలు అతిక్రమిస్తే జరిమాన తప్పదు

**కుందుర్పి(మేజర్ న్యూస్) :** యువత పొగాకు దూరంగా ఉండాలని పొగాకు నియంత్రణ జిల్లాఅధికారి శ్రీరాములు పేర్కొన్నారు. మండలపరిధిలోని బోదపల్లి గ్రామంలో మంగళవారం జాతీయపొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా ప్రజలు పొగాకు ఉత్పత్తులు వాడడం వల్ల కలిగేనష్టాలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పొగాకు నియంత్రణ జిల్లా సోషల్ వర్కర్ శ్రీరాములు మాట్లాడుతూ నేటి కంప్యూటర్ సమాజంలో యువత పొగాకు ఎక్కువగా అలవాటు పడుతుందని దానివల్ల చాలా ప్రమాదాలు జరుగుతాయని తెలిపారు. ధూమాపానాన్ని బహిరంగం గా సేవించడం వల్ల ప్రభుత్వం నిబంధనల ప్రకారం చట్టపరంగా చర్యలు తీసుకుంటారన్నారు. అనంతరం పొగాకు ఉత్పత్తులను వాడటం వల్ల కలిగే వ్యాధులు,నష్టాలపై గ్రామప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో క్రీడాకారులు గ్రామ యువకులు భాస్కర్,గిరీష్, లోకేష్,వంశీ అనేకమంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# బాల్యవివాహరహిత ఆంధ్ర ప్రదేశ్‌ను నిర్మించడమే మన లక్ష్యం : సిడిపిఓ పద్మావతి




**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** బాల్య వివాహరహిత ఆంధ్ర ప్రదేశ్ నిర్మించడమే మన లక్ష్యం అని రాయదుర్గం సిడిపిఓ ఏఎల్ పద్మావతి పేర్కొన్నారు మంగళవారం మండల పరిధిలో 74 ఉదయ గోళం గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో గ్రామ ప్రజలతో మరియు కిషోర్ బాలికలతో బాల్యవివాహాలపై మరియు భేటీ బచావో బేటి పడావో కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ కుటుంబంలో ప్రతి తల్లిదండ్రులు కుటుంబీకులు ఆడపిల్లల వివాహం పట్ల ఖచ్చితమైన నిర్ణయం తీసుకోవాలని 18 ఏళ్ల తర్వాత ఆడపిల్లకు పెళ్లి చేసే నిర్ణయం తీసుకోవాలని బాల్య వివాహం జరిపిస్తే చట్టరీత్యా నేరమని దీనివల్ల ఆడపిల్లకు శారీరకంగా మరియు మానసికంగా ఇబ్బంది కలిగే అవకాశాలుంటాయని ఒకవేళ బాల్య వివాహం జరపాలనుకుంటే తల్లిదండ్రులు మరియు బాల్య వివాహం జరిపించడం సహకరించిన పెద్దలకు వారిపై కేసు నమోదు అయితుందని గ్రామస్తులకు సూచించారు అలాగే అంగన్వాడి కేంద్రంలో అందిస్తున్న పౌష్టికాహారం మరియు కోడిగుడ్లను క్రమం తప్పకుండా లబ్ధిదారులు తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నాగరత్నమ్మ హెచ్ఎం ఫణీంద్ర అంగన్వాడి కార్యకర్తలు భాగ్యమ్మ అనితమ్మ సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# శివపురం పెద్దమ్మ గుడి వద్ద రోడ్డు ప్రమాదం



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలంలోని శివపురం పెద్దమ్మ గుడి వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. శింగనమల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు చిన్న పిల్లల వైద్యుడు డాక్టర్ ప్రవీణ్ కుమార్ వెళ్తున్న కారును అంతపురం నుంచి తాడిపత్రి వెళుతున్న ఆర్టీసీ బస్సు ఢీకొన్నది. కారులోని బెలూన్స్ ఓపెన్ కావడంతో ఎటువంటి ప్రమాదం జరగలేదు. డాక్టర్ ప్రవీణ్ కుమార్ సురక్షితంగా ప్రమాదం నుంచి బయటపడ్డారు. జరిగిన సంఘటన పై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# వివిధ పూజా కార్యక్రమాలలో పాల్గొన్న గుమ్మనూరు ఈశ్వర్

**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి భార్య కీ. శే. త్రివేణి అమ్మగారి మూడవ వర్ధంతి సందర్బంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు యువనేత పామిడి, గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ త్రివేణి గారి సమాధిని మంగళవారం సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం తమ పిన్ని గారితో ఉన్న మధుర క్షణాలను గుర్తుంచుకుని మనో వేదనకు గురయ్యారు. తమ పిన్ని గారు మా మధ్యన లేకపోవడం చాలా బాధాకరం అని వారు లేని లోటు స్పష్టంగా కనిపిస్తుంది అని విచారం వ్యక్తం చేశారు. అదేవిధంగా గుంతకల్లు నియోజకవర్గం నందు ప్రసిద్ధి చెందిన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలు చేశారు. అర్చకులు అధికారులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అంతేకాకుండా బళ్లారి పట్టణం నందు ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన దుర్గమ్మ దేవాలయం నందు దుర్గమ్మ సిడి సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# స్మశాన వాటికకు ప్రహరీ , గదుల నిర్మాణానికి భూమి పూజ

**హిందూపురం మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని 8 వ వార్డు శ్రీకశీతపురం లోని స్మశాన వాటిక లో స్పెషల్ గ్రాంట్ కింద 21 లక్షలు తో మంజూరు ఐన ప్రహరీ గోడ, గదులు నిర్మాణం కొరకు ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు మంగళవారం భూమిపూజ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం మునిసిపల్ చైర్మన్ డి ఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తి గత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, బాలాజీ, వార్డు కౌన్సిలర్ గిరి బాబు, 9 వ వార్డు కౌన్సిలర్ దుర్గ మంజుల, పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, తిమ్మయ్య, వార్డు ఇంచార్జి కదిరిప్ప, పట్టణ ప్రధాన కార్యదర్శి దుర్గ నవీన్,నాయకులు మంగేష్ ,వెంకటేష్ ,అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి దుర్గ నాని, టైలర్ గంగాధర్, అంజి, లింగేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# కబ్జాకు గురైన నగర పాలక సంస్థ ఆస్తులను స్వాధీనం చేసుకోవాలి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగర కార్పొరేషన్ సంస్థ నూతన కమిషనర్ జస్వంత్ రావును మంగళవారం ఆయన చాంబర్ లో సిపిఐ నాయకులు కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ అనంతపురం నగరంలో ప్రజల పైన ముఖ్యంగా చిన్నారుల పైన వీధి కుక్కలు దాడులు చేస్తూ ప్రాణాలను బలి తీసుకుంటున్నాయని కోర్టులు సైతంవీధి కుక్కలను నియంత్రించి ప్రజలను రక్షించాలని చెప్పినప్పటికీ అధికారులలో పాలకులలో చలనంలేదన్నారు. నగరంలో సెంట్రల్ పార్క్ సంబంధించిన కోట్లకు విలువచేసే స్థలాన్ని కొంతమంది కబ్జా చేశారని కబ్జా దారుల నుండి ఆ స్థలాన్ని నగరపాలక సంస్థ కాపాడుకోవడానికి చర్యలు చేపట్టడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని మండిపడ్డారు. ముఖ్యంగా వేసవికాలం ప్రారంభం కావడం ప్రజలకు త్రాగునీరు కొరత లేకుండా తగు చర్యలు అధికారులు తీసుకోవాలని కోరారు. ఇంటింటా చెత్త సేకరణలో నిర్లక్ష్యం జరుగుతుందనిచెత్త సేకరణ వాహనాలు ఈ మధ్యకాలంలో కనిపించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నగరపాలక సంస్థలో ప్రతి చిన్న పనికి ప్రజల నుండి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని అవినీతికి కేరాఫ్ అడ్రస్గా నగర పాలక సంస్థ ఉందని,సంస్థను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. కమిషనర్ ను కలిసిన వారిలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి బి. రమణయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు సి లింగమయ్య, నగర కార్యవర్గ సభ్యులు కే అల్లిపిర, ఎల్లుట్ల నారాయణస్వామి, చాంద్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# రెండో రోజు కొనసాగిన అంగన్వాడీల దీక్ష

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** అంగన్వాడి వర్కర్లకు గ్రాట్యుటి అమలు చేయాలని సిపిఎం నాయకులు మధుసూదన్ డిమాండ్ చేశారు. అంగన్వాడి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ చేపట్టిన దీక్ష రెండో రోజు మంగళవారం కొనసాగింది. అంగన్వాడీలు చేపట్టిన దీక్షకు సిపిఎం నాయకులు మధుసూదన్ సంఘీభావం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను పట్టించుకోవడం లేదని వాపోయారు. కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని, మినీ సెంటర్లను ప్రధాన సెంటర్లుగా మార్చాలని కోరారు. వర్కర్లపై పని ఒత్తిడి పెరుగుతోందని, సంబంధిత యాప్ లను తొలగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడి కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు.



## కంబదూరు సమీప కొండలో అగ్ని ప్రమాదం

**గడ్డి, చెట్లు మంటల్లో బూడిద**
**భీములకుంట వైపు పంటలకు ముప్పు హెచ్చరిక**
**పక్షులు, జంతువులకు తీవ్ర నష్టం**
**రైతులు అప్రమత్తంగా ఉండాలన్న అధికారులు**

**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని కర్ణాటక లాస్ట్ బార్డ్ లో ఉన్న కంబదూరు గ్రామానికి అతి సమీపంలో ఉన్న కొండకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టిన ఘటన స్థానికంగా ఆందోళన కలిగిస్తోంది. మంగళవారం ఉదయం నుంచి కొండలో వ్యాపించిన మంటలు గడ్డి, చిన్న మొక్కలు, చెట్లను దహనం చేస్తూ విస్తృతంగా వ్యాపిస్తున్నాయి. దీంతో కొండ ప్రాంతం మొత్తం పొగమంచుతో కమ్ముకుని అటవీ సంపద బూడిదవుతోంది. మంటలు భీములకుంట వైపు ఉన్న కస్తూరిబాయ్ పాఠశాల సమీప ప్రాంతాలకు వ్యాపించే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ ప్రాంతంలో పలువురు రైతులు పంటలు సాగు చేయడంతో మంటలు పంట పొలాలకు చేరే అవకాశం ఉందని గ్రామస్తులు పేర్కొన్నారు. కొండకు ఆనుకుని ఉన్న రైతులు తమ పంటలను రక్షించుకునేందుకు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. రాత్రి సమయంలో గాలి వేగం పెరిగితే మంటలు మరింత వ్యాపించే ప్రమాదం ఉందని సూచించారు. ఈ అగ్ని ప్రమాదంతో కొండలో నివసించే పక్షులు, చిన్న జంతువులు తీవ్రంగా నష్టపోయాయి. పక్షుల అరుపులు స్పష్టంగా వినిపిస్తుండగా, గుడ్లు కాలిపోయినట్టు స్థానికులు తెలిపారు. పాములు సహా అనేక జీవులు మంటల్లో చిక్కుకుని మృతి చెందినట్టు సమాచారం. ఎలుగుబంట్లు ఇతర కొండ ప్రాంతాలకు పారిపోతున్న దృశ్యాలు కనిపించాయని గ్రామస్తులు చెబుతున్నారు. గుర్తుతెలియని వ్యక్తుల నిర్లక్ష్య చర్య వల్ల ప్రకృతి సంపదకు భారీ నష్టం వాటిల్లిందని ప్రజలు మండిపడుతున్నారు. ఘటనపై సంబంధిత శాఖలు దర్యాప్తు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతు న్నారు.





# డీలర్లు కార్డుదారులకు సక్రమంగా నిత్యావసర సరుకులు పంపిణీ చేయండి

**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండలంలోని చౌక ధాన్యపు డిపో డీలర్లు బియ్యం కార్డులు ఉన్న వారికి సక్రమంగా



నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని తహసిల్దార్ మునివేలు ఆదేశించారు. మంగళవారం బొమ్మనహాల్ తహసిల్దార్ కార్యాలయంలో డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ నెల 26 నుంచి ఇంటింటికి బియ్యం పంపిణీ సక్రమంగా ఉండాలన్నారు. ప్రతి నెల ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు డీలర్లు కార్డుదారులకు పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, డీలర్లు పాల్గొన్నారు.

## వాహనాలకు నంబర్ ప్లేట్ లేకుంటే సీజ్ ..

### – వాహనాలు తనిఖీ చేసిన రూరల్ పోలీసులు

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** వాహనాలకు నంబర్ ప్లేట్ లేకుంటే సీజ్ చేస్తామని రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి వాహనదారులను హెచ్చరించారు. సందర్భంగా సిఐ శివగంగాధర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి తాడిపత్రి రూరల్ పరిధిలోని కడప రోడ్డు లోని రూరల్ పోలీస్ స్టేషన్ వద్దమంగళవారం తెల్లవారుజామున వాహనాలు తనిఖీ చేపట్టారు. ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ వాహనానికి ముందు వైపు, వెనుక వైపు నంబర్ ప్లేట్ కచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలని వాహనదారులకు సూచించారు. నంబర్ ప్లేట్ లేనియెడల వాహనాన్ని సీజ్ చేసి స్టేషన్ కు తరలిస్తావని హెచ్చరించారు.కావున ప్రతి ఒక్క వాహనదారులు నంబర్ ప్లేట్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అలాగే వాహనదారులు హెల్మెట్, సీట్ బెల్ట్ కచ్చితంగా వాడాలని సూచించారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలకు పటిష్ట పోలీసు బందోబస్తు - ఎస్సై నాగ మధు

**కణేకల్, మేజర్ న్యూస్ :** కణేకల్ పట్టణంలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా మరియు అవాంఛనీయ ఘటనలు లేకుండా జరగేలా పోలీసులు ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. జిల్లా ఎస్పీ పి జగదీశ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు నిర్వహించారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో అనధికార వ్యక్తులు



గుమిగూడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బందిని నియమించి, పరీక్షలు సజావుగా జరిగేలా పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు లేదా నిషేధిత వస్తువులు తీసుకురాకుండా ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. అదేవిధంగా ప్రశ్నాపత్రాల రవాణా మరియు భద్రత కోసం ప్రత్యేక పోలీసు ఎస్కార్ట్ను ఏర్పాటు చేశారు. ఎగ్జామ్స్ సెంటర్ల పరిసర ప్రాంతాలలో అనుమానాస్పద వ్యక్తులపై నిఘా పెంచి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్సై నాగమధు తెలిపారు.